# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఏడవ పాఠము

## పరిస్థితుల దృష్టికోణము: వాస్తవములను అర్థము చేసుకొనుట

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ........ 1
దేవుడు ........ 2
అధికారము ........ 3
నిరపేక్షమైన ........ 3
ప్రత్యేకమైన ........ 4
సమగ్రమైన ........ 5
నియంత్రణ ........ 5
సార్వభౌమ ........ 6
నైతిక ........ 8
సాన్నిధ్యము ........ 9
నిబంధన రాజు ........ 9
నరవతారియైన ప్రభువు ........ 10
పరిచర్య చేయు ఆత్మ ........ 12
సృష్టి ........ 14
ఆశ్చర్యకరమైన ........ 15
నివాసులు ........ 15
ఆత్మీయ పోరాటము ........ 18
ప్రాకృతిక ........ 19
సృష్టి ........ 19
పతనము ........ 20
విమోచనము ........ 21
మానవాళి ........ 23
సమాజము ........ 24
ఏకత్వము ........ 24
సామ్యము ........ 28
సమాజము ........ 29
వ్యక్తులు ........ 31
స్వభావము ........ 32
అనుభవాలు ........ 32



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

శరీరము ........................................................................................................ 33

భూమికలు ...................................................................................................... 35

**ముగింపు ..................................................................................................... 36**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఏడవ పాఠము

పరిస్థితుల దృష్టికోణము: వాస్తవములను అర్థము చేసుకొనుట

## ఉపోద్ఘాతం

ఆంగ్ల సాహిత్యములో షెర్లాక్ హోమ్స్ అత్యంత ప్రఖ్యాతిగాంచిన డిటెక్టివ్ లలో ఒకడు. కల్పిత పాత్ర అయిన షెర్లాక్ హోమ్స్ కేసులను పరిష్కరించుటలో పోలీసువారికి సహాయపడిన అత్యంత చురుకైన సహాయకుడైయున్నాడు. మరియు కేసులను పరిష్కరించుటలో హోమ్స్ యొక్క నైపుణ్యత రెండింతలుగా ఉన్నది. ఒక వైపున, కేసులోని ఔచిత్యమైన వాస్తవిక వివరములన్నిటిని కనుగొనుటకు అతనికి గొప్ప పరిశీలన శక్తి ఉన్నది. మరొక వైపున, ఈ వాస్తవములు తాను పరిష్కరించుచున్న నేరమునకు ఏ విధముగా ముడిపడియున్నవో అర్థము చేసుకొనుటకు అతడు అమోఘమైన తర్కమును కలిగియున్నాడు. సరే, కొన్ని విధాలుగా, బైబిలు నిర్ణయాలను తీసుకొనుటలో క్రైస్తవులు షెర్లాక్ హోమ్స్ వలె ఉండవలసిన అవసరత ఉన్నది. మనము అనేక వాస్తవిక వివరములను గుర్తించవలసియున్నది. మరియు ఈ వాస్తవములన్నీ మనము జవాబులిచ్చుటకు ప్రయత్నించు నైతిక ప్రశ్నలతో ఏ విధముగా ముడిపడియున్నవో కూడా మనము కనుగొనవలసియున్నది.

*బైబిలానుసారమైన నిర్ణయములను తీసుకొనుట* అను మన పాఠ్యక్రమములో ఇది ఏడవ పాఠము, మరియు దీనికి "పరిస్థితుల దృష్టికోణము: వాస్తవములను అర్థము చేసుకొనుట" అను శీర్షికనిచ్చాము. ఆధునిక లోకములో మనము ఎదుర్కొను నైతిక పరిస్థితులలోని ప్రధానమైన భాగములను గుర్తించి, దానిలోని ప్రతి భాగము మనము తీసుకొను నైతిక నిర్ణయముల మీద ఎలాంటి ప్రభావము చూపాలో వివరించుట ఈ పాఠములో మన లక్ష్యమైయున్నది.

ఈ పాఠములన్నిటిలో, బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుటకు మనము ఉపయోగించు పద్ధతి ఏమనగా, నైతిక తీర్పులలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయున్నది. ప్రతి నైతిక సమస్య విషయములో మూడు ప్రధానమైన దృష్టికోణములను మనము పరిగణలోనికి తీసుకోవాలని నీతిశాస్త్రమును గూర్చిన ఈ దృక్పథము మనకు జ్ఞాపకము చేస్తుంది: మనము నిర్ణాయక దృష్టికోణము అని పిలచిన దేవుని వాక్యము మీద దృష్టి; మనము అస్తిత్వ దృష్టికోణము అని పిలచిన వ్యక్తి మీద దృష్టి; మరియు పరిస్థితుల దృష్టికోణము అని పిలచిన పరిస్థితి మీద దృష్టి. ఇప్పటి వరకు కొన్ని పాఠములలో, మనము పరిస్థితుల దృష్టికోణములోని కొన్ని అంశముల మీద దృష్టిపెట్టాము, మరియు ఈ పాఠములో కూడా క్రైస్తవ నీతిశాస్త్రములోని ఈ కోణమును మరికొంత పరిశీలన చేద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మునుపటి పాఠములో, మన నైతిక పరిస్థితిలోని అత్యంత మౌలికమైన విషయములను మనము వాస్తవములుగా గుర్తించిన విషయమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. ఈ వాస్తవములలో ఉనికిలో ఉన్న సమస్తము భాగమైయుంటుంది. దీనికి తోడు, నీతిశాస్త్రములో విశేషముగా ప్రాముఖ్యమైన రెండు రకముల వాస్తవములను మనము గుర్తించాము. మొదటిగా, మనము మన లక్ష్యములను గూర్చి మాట్లాడాము, అవి మన ఆలోచనలు, మాటలు మరియు క్రియల వలన కలుగు ఉద్దేశించబడిన లేక సాధ్యమైన పరిణామాలైయున్నవి. మరియు రెండవదిగా, మనం మాధ్యమాలను గూర్చి మాట్లాడాము, అవి మనము లక్ష్యములను చేరుటకు ఉపయోగించు మార్గములైయున్నవి.

ఈ పాఠములో, వాస్తవములు అను విశాలమైన విభాగమును వివరముగా చూద్దాము. విశేషముగా, మనము నైతిక నిర్ణయములను తీసుకొనునప్పుడు దేవునిని గూర్చి, మన చుట్టూ ఉన్న లోకమును గూర్చి, మరియు మానవులను గూర్చిన వాస్తవములను పరిగణించవలసిన ప్రాముఖ్యతను మనము విశదీకరిద్దాము.

మన పాఠం మూడు ప్రధానమైన భాగములుగా విభాగించబడుతుంది. మనము జీవించు, చలనము కలిగియుండు మరియు ఉనికి కలిగియుండు దేవుడు అను వాస్తవమును గుర్తిస్తూ ఆరంభిద్దాము. తరువాత, ప్రకృతిలోని పలు మండలములను చూస్తూ సృష్టి యొక్క సాధారణ వాస్తవములను వర్ణిద్దాము. మరియు చివరిగా, మన నైతిక పరిస్థితిలో మానవత్వము ఒక కీలకమైన భాగము అయ్యున్నది అని మనము చూద్దాము. మన నైతిక పరిస్థితిలో మొదటి మరియు అత్యంత ప్రాముఖ్యమైన వాస్తవముగా దేవుని ముందుగా చూద్దాము.

## దేవుడు

దేవుడు ప్రతి ఇతర వాస్తవమునకు ఉనికిని మరియు అర్థమును ఇచ్చువాడు గనుక మన పరిస్థితిలో దేవుని గూర్చి ఉన్నతమైన వాస్తవముగా మాట్లడదాము. దేవుడు వాటిని సృష్టించాడు మరియు వాటిని కొనసాగించుచున్నాడు కాబట్టే ఇతర వాస్తవములు ఉనికిలో ఉన్నాయి. మరియు తన సృష్టిలో దేవుడు అధికారికముగా వాటికి అర్థమును అపాదిస్తాడు కాబట్టే వాటికి అర్థము ఉన్నది. అనగా మనము ప్రతి వాస్తవమును దేవుని ఉనికి మరియు స్వభావము వెలుగులో ఎల్లప్పుడూ వ్యాఖ్యానించవలసియున్నది. కాబట్టి, వాస్తవముల యొక్క నైతిక ప్రాముఖ్యతను పరిగణించుటకు మనము సిద్ధపడినప్పుడు, దేవునితో ఆరంభించుట చాలా ప్రాముఖ్యమైయున్నది.

క్రైస్తవ నీతిశాస్త్రములో ఉన్నతమైన వాస్తవముగా దేవుని గూర్చిన మన సంభాషణ దేవుని గుణములో మూడు సుపరిచితమైన విషయముల మీద దృష్టిపెడుతుంది: ఆయన అధికారము, దీనిలో సృష్టియావత్తును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాలించుటకు ఆయన కలిగియున్న అధికారము భాగమైయున్నది; ఆయన నియంత్రణ, ఇది సృష్టియావత్తు మీద ఆయన కలిగియున్న శక్తి మరియు పరిపాలన అయ్యున్నది; మరియు ఆయన సాన్నిధ్యము, ఇది సృష్టిలో ఆయన ఉనికి మరియు వ్యక్తీకరణ అయ్యున్నది. సృష్టి యావత్తు మీద దేవుని అధికారము, లేక పాలించు హక్కును చూస్తూ మనము ఆరంభిద్దాము.

## అధికారము

సృష్టియావత్తు మీద దేవుడు అధికారమును, పాలించు హక్కును కలిగియున్నాడు అని లేఖనములు ఆరంభము నుండి ముగింపు వరకు స్పష్టము చేస్తాయి. దేవుడు సర్వసృష్టికి సృష్టికర్త మరియు కొనసాగించువాడు అయ్యున్నాడు అను వాస్తవములో నుండి పాలించు ఈ హక్కు వెలువడుతుంది. దేవుడు ఉనికిలోనికి తీసుకొనిరాని లేక ఉనికిలో కొనసాగుటకు దేవుని మీద ఆధారపడని సృష్టిలోని ఏభాగము లేదు. సృష్టికర్తగా దేవుని అధికారము క్రైస్తవ నీతిశాస్త్రములో మనము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకోవలసిన కనీసము మూడు మౌలిక గుణములను కలిగియుంటుంది: మొదటిగా, ఆయన అధికారము నిరపేక్షమైనది. రెండవదిగా, అది ప్రత్యేకమైనది. మరియు మూడవదిగా, అది సమగ్రమైనది. ఇప్పుడు వీటిలో ఒక్కొక్క దానిని మరింత వివరంగా చూద్దాము, సృష్టికర్తగా తండ్రి కలిగియున్న అధికారము యొక్క నిరపేక్షమైన స్వభావముతో మొదలుపెడదాము.

### నిరపేక్షమైన

దేవుడు తాను సృజించిన వాటన్నిటి మీద సంపూర్ణమైన మరియు పూర్తి స్వాతంత్ర్యమును కలిగియున్నాడు అను భావనలో దేవుని అధికారము నిరపేక్షమైనదిగా ఉన్నది. మట్టి మీద కుమ్మరి కలిగియున్న అధికారముతో పోల్చుతూ లేఖనము దేవుని యొక్క నిరపేక్ష అధికారమును ఉదాహరిస్తుంది. ఇట్టి వర్ణనను మనము యెషయా 29:16, యెషయా 45:9, యిర్మీయా 18:1-10 మరియు రోమా 9:18-24లో చూడగలము. రోమా 9:20-21లో పౌలు దేవుని అధికారమును వర్ణిస్తున్న తీరును గమనించండి:

> అవును గాని ఓ మనుష్యుడా, దేవునికి ఎదురు చెప్పుటకు నీవెవడవు? నన్నెందు కీలాగు చేసితివని రూపింపబడినది రూపించినవానితో చెప్పునా? ఒక ముద్దలోనుండియే యొక ఘటము ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా? (రోమా 9:20-21).

దేవుడు సకల సృష్టికి కర్తయైయున్నాడు గనుక, తాను సృష్టించు దానితో ఆయన చేయగోరునదంతయు చేయడానికి ఆయనకు స్వాతంత్ర్యమున్నది మరియు హక్కు కూడా ఉన్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు ప్రజల మీద దేవుని నిరపేక్ష అధికారము విషయములో ఏమి వాస్తవమైయున్నదో అదే మిగిలిన సృష్టి మీద ఆయన కలిగియున్న అధికారము విషయములో కూడా వాస్తవమైయున్నది. దేవుడు తాను సృజించిన ప్రతిదాని ద్వారా తనకు నచ్చినది చేయగలడు. తనకు నచ్చిన విధముగా, తాను కోరు విధముగా అది పని చేయునట్లు, మరియు తన సొంత ప్రామాణికతల ఆధారముగా దానికి తీర్పుతీర్చుటకు దాని విషయములో కార్యము చేయు స్వాతంత్ర్యము మరియు హక్కు ఆయనకు ఉన్నది.

కాబట్టి, దేవుడు తన నైతిక వివేచనలను బయలుపరచినప్పుడు, అవి వాస్తవమైయున్నవి మరియు అవి ఏనాడు పరీక్షింపదగనివి. సామాన్య పదములలో, వారి నైతిక తీర్పులను వారికి ఆజ్ఞాపించుటకు దేవునికి హక్కు ఉన్నదను ఆలోచనను క్రైస్తవులు సాధారణంగా అంగీకరిస్తారు. అయితే చాలాసార్లు, దేవుని నైతిక వివేచనలు మరొక ప్రామాణికత ద్వారా నిర్ధారించబడితే తప్ప వాటిని అంగీకరించుటకు మనము నిరాకరిస్తాము, మరియు ఆయన స్పష్టముగా తెలిపిన విషయములకు లోబడకుండా తప్పించుకొనుటకు సాకులు వెదకుతుంటాము. అయితే ఇంతకు ముందు మనము చూసినట్లు, నీతిశాస్త్రము మీద దేవుని అధికారము నిరపేక్షమైనది. ఆయన నైతిక వివేచనలు, మంచి చెడ్డలను గూర్చి ఆయన కలిగియున్న అవగాహనలను వాస్తవములుగా మనము అంగీకరించాలి, ఎందుకంటే ఆయన అవి వాస్తవములు అని చెప్పాడు.

## ప్రత్యేకమైన

రెండవదిగా, తండ్రి నిరపేక్షమైన అధికారము మాత్రమేగాక, దానితో కూడా ఆయన తాను సృజించిన సకల సృష్టిపై ప్రత్యేకమైన అధికారము సహితం కలిగియున్నాడు.

సృష్టికర్తగా దేవుని అధికారము ప్రత్యేకమైనది అని మనము చెప్పునప్పుడు, దేవుడు మాత్రమే నిరపేక్షమైన అధికారమును కలిగియున్నాడు అని మాత్రమే మన అర్థమైయున్నది. నిరపేక్షమైన అధికారం సృష్టికర్తకు మాత్రమే చెందినదైయున్నది, మరియు దేవుడొక్కడే ఆ సృష్టికర్తయైయున్నాడు. కాబట్టి, దేవుడు మాత్రమే ఈ ఉన్నతమైన అధికారమును కలిగియున్నాడు. ఆత్మలు, దేవదూతలు, మరియు భూలోక పాలకులు వంటి ఇతర అధికారములు కూడా ఉన్నాయి. మరియు సదరు వ్యక్తులు కూడా తమ జీవితముల మీద కొంత వరకు అధికారమును కలిగియుంటారు. కాని ఇవ్విధమైన సకల అధికారములు దేవుని చేతనే అనుగ్రహింపబడినవైయున్నవి, గనుక దేవుని యొక్క అధికారమే ఎల్లప్పుడు సృష్టములకు గల అధికారము కంటే ఉన్నతమైనదైయుంటున్నది. ఫలితంగా, ప్రతి క్రింద అధికారమును సృష్టికర్త యొక్క గొప్ప అధికారము నిరాకరించగలదు. అనగా దేవుని నైతిక వివేచనలను యోగ్యమైన రీతిలో ప్రశ్నించుట కూడా సాధ్యము కాదు. ఇందుమూలముగానే మన నైతిక నిర్ణయములను దేవునికి సంపూర్ణ సమర్పణ కలిగి తీసుకోవాలని బైబిలు ఉద్ఘాటిస్తుంది.

### సమగ్రమైన

మూడవదిగా, నిరపేక్షమైన మరియు ప్రత్యేకమైన అధికారము కలిగియుండుటతో సహా, దేవుడు ఈ విశ్వమంతటిపై సమగ్రమైన అధికారముగలవాడైయున్నాడు.

దేవుని అధికారము సమగ్రమైనదని మనము చెప్పినప్పుడు, అట్టి అధికారం ఆయన సృజించిన సమస్తముపై, సవివరంగా ఉంటున్నదనేది మన అర్థమైయున్నది. ఈ వాస్తవానికి సంబంధించిన ముఖ్యమైన అంతర్భావములు కనీసం రెండైనా ఉన్నాయి. మొదటిగా, సృష్టములన్నీ దేవుని అధికారము యొక్క ఆధీనములో ఉన్నాయి. మరొక మాటలో, అనేకమంది మానవులు దేవునిపై తిరుగుబాటు చేసి ఆయన ఆజ్ఞలకు సమర్పించుకొనుటకు నిరాకరించినప్పటికీ, ఆయన నైతిక వివేచనలు వారికి అనువర్తించబడతాయి. మనము ఈ లోకంలో ఏ ప్రదేశంలో నివసిస్తున్నా లేక, మనమెవరమైయున్నా, మన సంస్కృతి లేదా మన మతమేదైనా వీటన్నిటితో నిమిత్తము లేకుండా, మనమందరము దేవునికి లెక్క అప్పజెప్పవలసినవారమైయున్నాము. మరియు రెండవదిగా, దేవుడు సమస్తమును సృజించాడు కాబట్టి, నైతికముగా తటస్థముగా ఉన్న సృష్టిలోని ఒక కోణము కూడా లేదు. ఆయనే సమస్తమును ఒక సదుద్దేశంతో సృష్టించాడు, దానికొక నైతిక గుణమును నియమించాడు. సృష్టిలోని సమస్తము అది పనిచేయవలెనని దేవుడు కోరుతున్న విధంగా పనిచేస్తుంది, కాబట్టి అది మంచిదైయుంటుంది, లేదా పనిచేయక ఆయనకు విరోధంగా తిరుగుబాటు చేస్తుంది, కాబట్టి అది చెడ్డదైయుంటుంది. సృష్టియావత్తు, దానిలోని ప్రతి చిన్న కణము, ఆయన ఆధీనములో ఉన్నది. కాబట్టి, దేవుని సేవించుటకు మనము ప్రయత్నించుచుండగా, మనము ఎల్లప్పుడూ దీనిని పరిగణించి ఆయన అధికారమునకు లోబడియుండాలి.

దేవుని అధికారమును చూశాము కాబట్టి, ఇప్పుడు దేవునిని గూర్చిన రెండవ వాస్తవము వైపుకు మన దృష్టిని తిప్పాలి: సృష్టియావత్తు మీద ఆయన కలిగియున్న నియంత్రణ — ఉనికిలో ఉన్న సమస్తమును అయన శక్తితో పాలించుట.

## నియంత్రణ

క్రైస్తవ సంఘములోని పలు శాఖలు ఆయన సృష్టి మీద దేవుడు కలిగియున్న నియంత్రణను విభిన్నమైన విధములుగా అర్థము చేసుకుంటారు అని ఆరంభము నుండే మనము గుర్తించాలి. అయితే దేవుని నియంత్రణను గూర్చిన కొన్ని అంశముల విషయములో లేఖనములు స్పష్టముగా ఉన్నాయి కాబట్టి చాలా వరకు క్రైస్తవులు సమ్మతిస్తారు.

సృష్టి మీద దేవుని నియంత్రణకు సంబంధించిన రెండు మౌలిక విషయములకు మాత్రమే మన చర్చను పరిమితము చేద్దాము. మొదటిగా, దేవుని నియంత్రణ యొక్క సార్వభౌమ గుణమును గూర్చి

మనము మాట్లాడదాము. మరియు రెండవదిగా, ఆయన నియంత్రణ యొక్క నైతిక గుణమును మనము ఉద్ఘాటిద్దాము. ముందుగా సృష్టి మీద దేవుని నియంత్రణ యొక్క సార్వభౌమ స్వభావమును చూద్దాము.

## సార్వభౌమ

శతాబ్దములుగా, సృష్టి మీద దేవుని యొక్క సార్వభౌమ నియంత్రణను క్రైస్తవులు తరచుగా ఉద్ఘాటించారు. అవును, కొన్ని విషయములలో వేదాంతవేత్తలు మరియు డినామినేషన్లు భిన్నత్వమును చూపారు. అయితే విశాలమైన ధోరణిలో మాట్లాడితే, తనకు తోచిన విధముగా సృష్టిని నియంత్రించగల అపరిమితమైన సామర్థ్యము మరియు అపరిమితమైన హక్కు దేవునికి ఉన్నదను బైబిలు బోధనను క్రైస్తవులు ఎల్లప్పుడూ ఉద్ఘాటించారు. అంతేగాక, ఆయన తన సృష్టి మీద మంచి మరియు బాధ్యతాయుతమైన రాజైయున్నాడు కాబట్టి, రాజ్యము యొక్క ప్రయోజనము కొరకు ఆయన తన శక్తిని మరియు హక్కును ఉపయోగిస్తాడు.

విచారకరముగా, తన సృష్టి మీద దేవుని యొక్క సార్వభౌమ నియంత్రణ మానవ నైతిక బాధ్యత అను ఆలోచనకు పొంతన లేకుండా ఉంటుంది అని అనేక విధములుగా క్రైస్తవులు మరియు క్రైస్తవేతరులు కూడా కొన్నిసార్లు వాదించారు. ఈ ఆలోచనలు రెండు వాస్తవములు కాలేవని వారు తప్పుగా నమ్మారు. అయితే దేవుడు సార్వభౌముడైయుండాలి, లేక మనం బాధ్యులమైయుండాలి — రెండు సాధ్యము కాదు.

ఈ మధ్య సంవత్సరములలో, ఈ దృక్కోణము బహిరంగ ఆస్తికవాదము లేక ఓపెన్ థియిజం అను ఉద్యమములో వ్యక్తపరచబడింది. మన నైతిక నిర్ణయములు మరియు ప్రవర్తన కొరకు దేవుడు మానవులను బాధ్యులుగా ఉంచుటకు, మానవులు తమ జీవితముల మీద పూర్తి నియంత్రణ గలవారైయుండాలి అని బహిరంగ ఆస్తికవాదము బోధిస్తుంది. ఒకవేళ దేవునికి విశ్వము మీద సార్వభౌమ అధికారము ఉంటే, మనము చేయు పనుల కొరకు మనలను బాధ్యులుగా ఎంచు హక్కు ఆయనకు ఉండదు అని ఇది ఉద్ఘాటిస్తుంది.

కాబట్టి, మానవ నైతిక బాధ్యతను భద్రపరచుట కొరకు, దేవుడు అయితే స్వతహాగా తన సార్వభౌమతను పరిమితము చేసుకున్నాడు అని, లేక స్వయంగా తన స్వభావము వలన సర్వసృష్టిని నియంత్రించలేకపోతున్నాడు అని బహిరంగ ఆస్తికవాదము బోధిస్తుంది. ఏమి జరుగుతుందో దేవునికి తెలియదు అని, సృష్టిలో జరుగు విషయముల మీద ఆయనకు కేవలం పరిమిత ప్రభావము ఉన్నదని, మరియు అనేకసార్లు చరిత్ర కొనసాగు విధానమును బట్టి ఆయన విసుగు చెందుతాడని అది నిర్ధారిస్తుంది. క్లుప్తంగా, మానవ బాధ్యతను ఉద్ఘాటించుట కొరకు బహిరంగ ఆస్తికవాదము దేవుని సార్వభౌమ నియంత్రణను తిరస్కరిస్తుంది.

ఇప్పుడు, చారిత్రికముగా, దేవుని సార్వభౌమ నియంత్రణ మానవ బాధ్యతకు సంపూర్ణముగా పొంతనకలిగియున్నది అని క్రైస్తవ వేదాంతశాస్త్రము ఎల్లప్పుడూ బోధించింది. వాస్తవానికి, దేవుని నియంత్రణ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మానవ బాధ్యతను అడ్డగిస్తుంది అని చూచుటకు బదులుగా, సృష్టి మీద దేవునికి సార్వభౌమ నియంత్రణ ఉన్నందు వలన మానవులు నైతిక బాధ్యత కలిగియుంటారు అని ఉద్ఘాటిస్తూ క్రైస్తవ వేదాంతశాస్త్రము లేఖనములను అనుసరిస్తుంది. దీని అర్థమును విడమరచి చూద్దాము.

ఒక వైపున, దేవునికి తన సృష్టి కొరకు ఒక సమగ్రమైన ప్రణాళిక ఉన్నది అని మరియు ఆ ప్రణాళికను అమలు చేయుటకు ఆయన తన సృష్టిని నియంత్రిస్తాడు అని అనేక బైబిలు భాగములు బోధిస్తాయి. ఉదాహరణకు, హెబ్రీ. 6:17లో వలె, బైబిలు కొన్నిసార్లు మారని ఉద్దేశ్యములను గూర్చి మాట్లాడుతుంది, లేక మత్తయి 13:35 మరియు ఎఫెసీ. 1:4లో వలె లోకము యొక్క పునాది వేయబడక ముందు ఆయన చేసిన ఎంపికలు మరియు ప్రణాళికలను గూర్చి మాట్లాడుతుంది. మరొకొన్నిసార్లు, రోమా. 8:28లో వలె ఆయన సర్వసృష్టిని నియంత్రించు ప్రణాళికను అది సంబోధిస్తుంది. అపొ. 4:28 మరియు రోమా. 8:29లో వలె ఆయన ప్రజలను మరియు సన్నివేశములను నియమించుటను గూర్చి కూడా అది మాట్లాడుతుంది.

ఇప్పుడు, ఆయన పుర్వాలోచన, ఆయన ప్రత్యక్ష మరియు పరోక్ష చిత్తము, మరియు ఆయన అనుకూల మరియు ప్రతికూల శాసనముల వంటివాటితో అనేక విధములుగా అనుబంధపరచుట ద్వారా దేవుడు విశ్వముపై నియంత్రణ కలిగియున్నాడు అను విషయమును క్రైస్తవులు సమర్థించారు. కాని చివరి విశ్లేషణలో, దేవుడు సృష్టికర్త అయ్యున్నాడు కాబట్టి, ఆయన తన సృష్టి మీద సార్వభౌమ నియంత్రణను కలిగియుండగలడు మరియు కలిగియున్నాడు అని చారిత్రిక క్రైస్తవ్యము ఎల్లప్పుడూ ఉద్ఘాటించింది.

మరొక వైపున, దేవుని సార్వభౌమ నియంత్రణను నైతిక బాధ్యతకు భిన్నమైనదిగా చూచుటకు బదులుగా, క్రైస్తవ్యము దేవుని సార్వభౌమ నియంత్రణను నైతిక బాధ్యతకు ఆధారముగా చూసింది. ఫిలిప్పీ 2:12-13లో దేవుని సార్వభౌమ నియంత్రణ మరియు మన బాధ్యత మధ్య ఉన్న అనుబంధమును పౌలు వ్యాఖ్యానించిన విధానమును వినండి.

> భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుడి. ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ. 2:12-13).

దేవుడు వారి జీవితములలో కార్యము చేస్తూ, ఆయన సారభౌమ ప్రణాళికకు అనుగుణంగా కార్యములు చేయుటకు పురికొల్పుచున్నాడు కాబట్టి ఫిలిప్పీ క్రైస్తవులు నైతికముగాను గౌరవప్రదముగాను జీవించవలసియున్నది అను విషయమును ఇక్కడ గమనించండి. ఈ విధముగా, వారి జీవితముల మీద ఆయన కలిగియున్న సార్వభౌమ నియంత్రణ వారి నైతిక బాధ్యతకు ఆధారమైయున్నది. దైవిక సార్వభౌమత్వము మరియు మానవ బాధ్యత ఒకదానికొకటి పూర్తిగా భిన్నమైనవిగా ఉన్నట్లు చూచుటకు బదులుగా, దేవుని సార్వభౌమత్వము మానవ బాధ్యతకు పునాదిగా ఉన్నదని పౌలు అర్థము చేసుకున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సృష్టి మీద దేవుని నియంత్రణ యొక్క సార్వభౌమ గుణమును గూర్చి ఇప్పటి వరకు మనము మాట్లాడాము గనుక, ఇప్పుడు ఆయన నియంత్రణ యొక్క నైతిక గుణమును గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము — నైతికతకు అనుగుణంగా ఉండునట్లు దేవుడు సృష్టిని రూపొందించిన విధానములను చూచుట ద్వారా.

## నైతిక

క్రైస్తవ నీతిశాస్త్రములో ఒక ప్రాముఖ్యమైన నియమము ఏమనగా, తప్పించుకొనుటకు అవకాశములేని నైతిక పరిస్థితులలోనికి దేవుడు మానవులను నెట్టడు. నైతిక సందిగ్ధతలు ఎంత సంక్లిష్టముగా కనిపించునప్పటికీ, పాపమును తప్పించుకొనుటకు మాధ్యమాలను మరియు అవకాశములను దేవుడు ఎల్లప్పుడూ అనుగ్రహిస్తాడు అని లేఖనము బోధిస్తుంది. 1 కొరింథీ. 10:13లో ఒక సామాన్య నియమము ఇవ్వబడినది, అక్కడ పౌలు ఈ మాటలను వ్రాస్తున్నాడు:

> సాధారణముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడ నియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతోకూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును (1 కొరింథీ. 10:13).

దీని యొక్క వాస్తవిక నేపథ్యములో, కొరింథీ సంఘము ఎదుర్కొనుచున్న విగ్రహారాధన చేయు శోధనను గూర్చి ఈ వచనము మాట్లాడుతుంది. అయితే సామాన్య నియమము కూడా వాస్తవమైయున్నది: మన ముందు ఉన్న వికల్పములన్నీ పాపభరితమైనవిగా ఉండు పరిస్థితులను దేవుడు అనుమతించడు. మనము తప్పించుకొను మార్గములు కలిగియుండు, అనగా పాపముతో నిండినదిగాక స్తుతింపదగిన పరిష్కారము కలిగియుండు పరిస్థితులను ఆయన కలిగిస్తాడు.

అవును, కొన్నిసార్లు ఇట్టి తప్పించుకొను మార్గము సులువుగా కనిపించదు. కొన్ని నైతిక సందిగ్ధతలను పరిష్కరించుట చాలా కష్టమని అనుభవములో నుండి మనందరికీ తెలుసు. మరియు బయటపడు మార్గమును ఉపయోగించుట కొరకు, ముందు మనలను మనము కొన్ని ప్రాముఖ్యమైన మార్గములలో మార్చుకోవలసియుంటుంది. అయితే ఇట్టి మార్పుల కొరకు అవకాశములు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి అను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు.

దేవుని నియంత్రణ నైతికమైనది అని చెప్పునప్పుడు మనము ఇవ్వగోరు అర్థము ఇదే. మన జీవితములలోని పరిస్థితులు మన అనైతిక ఎంపికలను ఏనాడు నిర్లక్ష్యము చేయని విధముగా ఆయన సృష్టిని క్రమపరచుచున్నాడు. పాప శోధన నుండి తప్పించుకొను మార్గమును కనుగొను విధముగా ఆయన విశ్వమంతటిని పాలించుచున్నాడు.

మన పరిస్థితిలో దేవుని అధికారము మరియు నియంత్రణను ప్రాథమిక వాస్తవములుగా పరిగణించాము గనుక, ఇప్పుడు దేవుని స్వభావములోని మూడవ కోణమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: ఆయన స్వయంగా లోకములో పాలుపంచుకొనుచుండగా మన మధ్య ఆయన సాన్నిధ్యము.

## సాన్నిధ్యము

సృష్టిలో దేవుని సాన్నిధ్యమును గూర్చిన మన సంభాషణ మూడు భాగములుగా విభజించబడుతుంది: మొదటిగా, నిబంధన రాజుగా దేవునిని గూర్చి మనము మాట్లాడదాము. రెండవదిగా, నరవతారియైన ప్రభువుగా ఆయనను గూర్చి మనము మాట్లాడదాము. మూడవదిగా, పరిచర్య చేయు ఆత్మగా ఆయనను గూర్చి మనము మాట్లాడదాము. సృష్టిపై, విశేషముగా మానవాళిపై నిబంధన రాజుగా దేవుని భూమికను ముందు చూద్దాము.

### నిబంధన రాజు

దేవుడు ఆదాము హవ్వలను సృజించిననాటి నుండి మన నిబంధన రాజుగా ఆయన మానవాళితో ఉన్నాడు. మునుపటి పాఠములో మనము చూసినట్లు, మన మొదటి తల్లిదండ్రులు దేవుని స్వరూపములుగా, భూమియందంతటా దేవుని రాజ్యమును వ్యాపింపజేయు బాధ్యతగల సామంత రాజులుగా చేయబడ్డారు. మరియు వారు నమ్మకముగా ఉన్నప్పుడు వారిని దీవించుటకు మరియు వారు పాపము చేసినప్పుడు వారిని శపించుటకు దేవుడు ఎల్లప్పుడూ త్వరితముగా అందుబాటులో ఉండేవాడు.

మానవాళి పాపములో పడిపోవుటతో, తోటలో చల్లటివేళ కూడా దేవుడు ఆదాముతో నడువలేదు. అయినను, ఆయన తన సృష్టిని విడిచిపెట్టలేదు; మన నిబంధన రాజుగా ఆయన మానవ జాతితో నిలిచియున్నాడు.

అవును, దేవుడు ఎల్లప్పుడూ అదృశ్యముగా సర్వవ్యాపి అయ్యున్నాడు. కాని ఆయన అనేక దృశ్యమైన రీతులలో కూడా కనిపించాడు, నిర్గమ. 13లో మనము చదువునట్లు అగ్ని స్తంభముగాను మరియు మేఘస్తంభముగాను. దీనితో పాటు, నిర్గమ. 14లో యెర్ర సముద్రమును పాయలుచేయుట వంటి ఆశ్చర్యకార్యముల ద్వారా ఆయన తన సన్నిధిని వ్యక్తపరచాడు. 2 రాజులు 1లో ఆకాశము నుండి అగ్నిని పిలచిన ఏలీయా వంటి ప్రజలతో ఆయన ప్రత్యేకమైన రీతులలో ఉన్నాడు. ఇశ్రాయేలు యొక్క నిబంధన రాజుగా దేవుడు ఎల్లప్పుడూ వారి మధ్య ఉండి, తన ప్రజలకు కాపుదలను మరియు ఆశీర్వాదములను ఇచ్చాడు, మరియు తన శత్రువులకు శాపమును మరియు నాశనమును కలిగించాడు. మరియు మత్తయి 5:34-35లో యేసు బోధించినట్లు దేవుడు నేటికి మన రాజైయున్నాడు.

మన నిబంధన రాజుగా మనతో దేవుని సాన్నిధ్యము, భూమి మీద మరియు దాని నివాసులందరి మీద తన తీర్పులను అమలుచేయుటకు ఆయన ఉన్నాడని సూచిస్తుంది. హెబ్రీ. 4:13 తెలియజేయుచున్నట్లు:

> మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది (హెబ్రీ. 4:13).

దేవుడు అన్ని చోట్ల ఉన్నాడు కాబట్టి ఆయన సమస్తమును చూస్తాడు. మరియు ఆయన చూచు దాని ఆధారముగా ఆయన మనకు తీర్పు తీర్చుతాడు. మునుపటి పాఠములలో మనము క్రైస్తవ నీతిశాస్త్రమును ఈ విధంగా నిర్వచించిన విధానమును మీరు గుర్తు చేసుకోవచ్చు:

> మానవ వ్యక్తిత్వములు, క్రియలు మరియు క్రియలలో ఏవి దేవుని ఆశీర్వాదములను పొందుతాయి మరియు ఏవి పొందవు అని నిర్ధారించు మాధ్యమముగా పరిగణించబడు వేదాంతశాస్త్రము.

మన నైతిక నిర్ణయములన్నీ దేవుడు ప్రస్తుత మరియు భవిష్యత్ న్యాయాధిపతిగా మనతో ఉన్నాడు అను విషయము ఆధారముగా తీసుకొనబడాలి. కాబట్టి, రాజరిక న్యాయాధిపతిగా మనతో ఆయన సాన్నిధ్యము మనము నైతిక నిర్ణయములను తీసుకొనుచుండగా పరిగణించవలసిన ఒక కీలకమైన వాస్తవమైయున్నది. దేవునికి వేరుగా మనము జీవించలేము; ఆయన తీర్పు మరియు ఆశీర్వాదము క్రింద ఆయన సాన్నిధ్యములో మనము నివసిస్తాము.

నిబంధన రాజుగా దేవుని భూమికను మనస్సులో ఉంచుకొని, యేసు క్రీస్తు యొక్క వ్యక్తిత్వమందు నరవతారియైన ప్రభువుగా మనతో దేవుని సన్నిధిని చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## నరవతారియైన ప్రభువు

యేసు బేత్లెహేములో మరియకు జన్మించినప్పుడు, దేవుడు ఒక క్రొత్త విధానములో మనతో నివసించాడు. ఆయన భౌతికముగా ఉనికిలో ఉండి మనలో ఒకరిగా సమాజములో నడచుట అత్యంత ప్రాముఖ్యమైన భిన్నత్వము కావచ్చు. ఆయన నరవతారిగా వచ్చుట వెనుక ఉన్న అనేక నైతిక పరిణామాలను మనము చెప్పవచ్చుగాని, మన సంభాషణను నాలుగు విషయములకు మాత్రమే పరిమితము చేద్దాము.

మొదటిగా, పాపక్షమాపణ అనునది భూమి మీద యేసు యొక్క మానవ స్వభావము మరియు భౌతిక సాన్నిధ్యము ద్వారా, విశేషముగా ఆయన సిలువ మరణము ద్వారా కలుగుతుంది అని హెబ్రీ. 2:17



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బోధిస్తుంది. మరియు ఈ క్షమాపణ మన సత్క్రియల కొరకు దేవుడు మనలను దీవించుటకు కారణమవుతుంది.

రెండవదిగా, మనము ఎదుర్కొను శోధనల మధ్య తన భూలోక మానవ జీవితము ద్వారా యేసు వ్యక్తిగత సహానుభూతిని అందించగలడు. హెబ్రీ. 2:18లోని మాటలను వినండి:

> తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయ గలవాడై యున్నాడు (హెబ్రీ 2:18).

పరలోకమందున్న తండ్రి ఎదుట విజ్ఞాపన చేయుట ద్వారా, మన క్రియలకు కఠినముగా తీర్పుతీర్చబడక కనికరముతో తీర్పుతీర్చబడునట్లు యేసు చూస్తాడు. మరియు మన పట్ల కృపను చూపమని తండ్రిని పురికొల్పి, పాపమును ఎదురించునట్లు మరియు అనుదినము క్షమాపణను అనువర్తించుకొనునట్లు మనలను బలపరుస్తాడు.

మూడవదిగా, మనతో యేసు యొక్క భూలోక సాన్నిధ్యము మానవ జీవితము అంతటి కొరకు ఉన్నతమైన నీతి క్రమమును మనకు అందిస్తుంది. లేఖనము క్రీస్తు జీవితములోని అనేక వివరములను నమోదు చేస్తుంది, మరియు వీటిలో ప్రతి ఒక్కటి పరిపూర్ణమైన నైతిక ప్రవర్తన, ఆలోచనలు, భావోద్వేగాలు, మరియు వివేచనలను గూర్చిన చిత్రమును మన ముందుంచుతుంది. మరియు మనము అనుకరించుటకు ఒక మాదిరిని ఇచ్చుట ద్వారా మాత్రమేగాక ఆయన వలె ఉండునట్లు మనలను బలపరచుట ద్వారా కూడా దేవుడు మనలను క్రీస్తు స్వరూపములోనికి మార్చుతున్నాడు.

మరియు నాల్గవదిగా, మన నైతిక విజయము యేసు సాన్నిధ్యము ద్వారా సాధ్యపడుతుంది. యేసు యొక్క భూలోక పరిచర్య దేవుని రాజ్యము యొక్క సంపూర్ణ పుణరుద్ధరణను ఆరంభించింది. తన మరియు మన విరోధులను సిలువ మీద ఓడించుట ద్వారా, నైతిక యుద్ధములలో నిలిచియుండునట్లు యేసు మనకు శక్తిని అనుగ్రహించాడు, మరియు మన అంతిమ విజయమును నిశ్చయపరచాడు.

ఇప్పుడు మనము భూమి మీద క్రీస్తు యొక్క మానవ సాన్నిధ్యములో ఉండలేము. కాని భూమి మీద ఆయన యొక్క మునుపటి సాన్నిధ్యము నైతిక ప్రవర్తనను ఉదాహరించుటకు, నైతిక ప్రవర్తనను సాధ్యపరచుటకు కీలకమైనదిగా ఉన్నది. మరియు పరలోకమందు ఆయన యొక్క కొనసాగు భౌతిక సాన్నిధ్యము దేవుని ఎదుట మన కొనసాగు నైతిక స్థితిలో ఒక కీలకమైన భాగమైయున్నది.

మన నిబంధన రాజుగా మరియు నరావతారియైన ప్రభువుగా దేవుని గూర్చి ఇప్పటి వరకు మనము మాట్లాడాము కాబట్టి, మనకు పరిచర్య చేయు ఆత్మగా దేవుని సాన్నిధ్యమును మనము చూద్దాము, ఇది ప్రస్తుత యుగములో మనము సామాన్యముగా అనుభవించు సూటైన దేవుని సాన్నిధ్యము అయ్యున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## పరిచర్య చేయు ఆత్మ

యేసు పరలోకమునకు ఆరోహణమైనప్పుడు సంఘము మీద ఆత్మను కుమ్మరించాడు. పరిశుద్ధాత్మ లెక్కలేనన్ని విధములుగా మనకు పరిచర్య చేస్తాడుగాని, మన మధ్య ఆయన చేయు రెండు ప్రధానమైన పరిచర్యలకు మాత్రమే మనము పరిమితమవుదాము. మొదటిగా, పరిశుద్ధాత్మ వ్యక్తిగత విశ్వాసులలో నివసించి, నైతిక నిర్ణయములను తీసుకొనుటలో మనకు సహకరిస్తాడు మరియు మనలను ప్రోత్సహిస్తాడు.

రోమా. 8:9-10లో, పరిశుద్ధాత్మ మనలో నివసించుటను గూర్చి అపొస్తలుడైన పౌలు ఈ మాటలు వ్రాశాడు:

> దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు కాడు. క్రీస్తు మీలోనున్నయెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది (రోమా. 8:9-10).

క్రైస్తవ నీతిశాస్త్రమునకు కీలకమైన కనీసం రెండు విషయములను పరిశుద్ధాత్మ చేస్తాడు అని పౌలు చెబుతున్నాడు: మొదటిగా, ఆయన మనకు ఆత్మీయ జీవితమును అనుగ్రహిస్తాడు, మరియు రెండవదిగా, ఆయన మనలను నియంత్రిస్తాడు. ఈ రెండు ఆలోచనలను మరింత వివరముగా చూద్దాము.

మానవాళి పాపములోనికి పడిపోవుట వలన, మానవులందరు ఆత్మీయ మరణ స్థితిలోనికి ప్రవేశించారు. ఇది మనలను నైతికముగా అసమర్థులనుగా చేస్తుంది; దేవుడు మంచిదిగా ఎంచు ఏ పనిని చేయుటకు కూడా మనకు సామర్థ్యము లేదు. అయితే పరిశుద్ధాత్మ మనకు నూతన జీవితమును ఇచ్చినప్పుడు, మనము సత్క్రియలు చేయునట్లు నైతిక సామర్థ్యమును కూడా ఆయన మనకు అనుగ్రహిస్తాడు. అనగా పాపమును ఎదురించుటకు మనము పరిశుద్ధాత్మ మీద ఆధారపడగలము మరియు ఆధారపడాలని అర్థము.

అయితే మనము దేవుని ప్రేమించి ఆయన ఆశీర్వాదములను ఆశించునట్లు పరిశుద్ధాత్మ మన హృదయములను మార్చుతాడు. క్లుప్తంగా, నైతికముగా జీవించు ఆశను ఆయన మనకు అనుగ్రహిస్తాడు. అదే విధముగా, మన జీవితముల మీద ఆయన కలిగియున్న నియంత్రణకు సమర్పించుకొని, మన పాపపు ఆశల స్థానములో దైవికమైన ఆశలను అన్వేషించుటకు మనము నైతిక బాధ్యత గలవారమైయున్నాము.

మనతో కూడా నివసించుటతో పాటుగా, సంఘములో సేవ చేయుటకుగాను విశ్వాసులకు అసాధారణమైన సామర్థ్యములను వరములుగా ఇచ్చుట ద్వారా కూడా పరిశుద్ధాత్మ పరిచర్య చేస్తాడు. చరిత్రలో పరిశుద్ధాత్మ విశ్వాసులకు అనేక విధములుగా వరములను ఇచ్చాడు. పాత నిబంధనలో కూడా ఆత్మ విశ్వాసులందరిలో నివసించియుండినప్పటికీ, ప్రవక్తలు, యాజకులు మరియు రాజులు వంటి కొందరు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వ్యక్తులకు మాత్రమే ఆయన ఆత్మీయ వరములను అనుగ్రహించాడు. అయితే దేవుని ప్రజలందరి మీద ఆత్మ కుమ్మరింపబడు దినము కొరకు పాత నిబంధన ఎదురుచూసింది. అపొ. 2:16-17లో పేతురు పలికిన మాటలను వినండి:

> యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా అంత్య దినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవ్వనులు దర్శనములు చూతురు (అపొ. 2:16-17).

విశ్వాసులందరి మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడు సమయమును గూర్చి యోవేలు ప్రవచిస్తూ, ఆత్మీయ వరములను ఆయన నివసించు ప్రతి ఒక్కరికి వ్యాపింపజేశాడు. మరియు ఇది పెంతెకొస్తు దినమున నెరవేరింది అని పేతురు బోధించాడు. ఆ దినము మొదలుకొని, సంఘములో ఉన్న ప్రతి విశ్వాసి ఆత్మీయ వరమును పొందాడు.

1 కొరింథీ. 12, రోమా. 12, మరియు ఎఫెసీ. 4 వంటి వాక్యభాగముల నుండి, అలాగే సంఘ చరిత్ర నుండి, కొన్ని ఆత్మీయ వరములు సామాన్యమైనవి అని మనము తెలుసుకుంటాము — సేవచేయుట, ప్రసంగించుట, బోధించుట, సువార్త ప్రకటించుట, ప్రోత్సహించుట, తోడ్పాటునిచ్చుట, నిర్వహణ చేయుట వంటివి. మరింత విశేషమైన వరములైన దర్శనములు, ఆశ్చర్యకార్యములు మరియు అన్యభాషలు వంటివి తక్కువ సామాన్యమైనవి. అయితే మనము ఏ ఆత్మీయ వరములు కలిగియున్నాము అనుదానితో నిమిత్తము లేకుండా, మనము చెప్పగోరు విషయము ఇదే: సంఘమును కట్టుటకుగాను పరిశుద్ధాత్మ వరములను కుమ్మరిస్తాడు. కాబట్టి, మనము ఏ వరములను కలిగియున్నప్పటికీ, దేవుని ప్రజల యొక్క మేలు కొరకు వాటిని ఉపయోగించుట మన నైతిక బాధ్యత అయ్యున్నది. 1 కొరింథీ. 12:7, 11లో ఈ విషయమును గూర్చి పౌలు చేసిన బోధను వినండి:

> అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడు చున్నది... అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు (1 కొరింథీ. 12:7, 11).

దేవుడు మనకు అనుగ్రహించిన వరములను గుర్తించి, వాటిని ఉపయోగించుట పరిశుద్ధాత్మ సాన్నిధ్యములో నివసించుచున్నాము అనుటకు స్పష్టమైన నైతిక అంతర్భావములలో ఒకటైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

స్వయంగా దేవునికి సంబంధించిన ఏ నైతిక పరిస్థితిలోనైనా మనము పరిగణించవలసిన కొన్ని అత్యంత ప్రాధమికమైన వాస్తవములు ఏమనగా: ఆయన నిరపేక్షమైన, ప్రత్యేకమైన, సమగ్రమైన అధికారము; సృష్టి మీద ఆయన సార్వభౌమ మరియు నైతిక నియంత్రణ; మరియు నిబంధన రాజుగా, నరావతారియైన ప్రభువుగా, మరియు పరిచర్యచేయు ఆత్మగా ఆయన సాన్నిధ్యము. దేవుని గూర్చిన సరియైన అవగాహనను మనము పొందుకున్నప్పుడు, ఆయనకు ఇష్టమైన నిర్ణయములను తీసుకొనుటకు, మరియు ఆయన ఆశీర్వాదములను పొందుకొనుటకు మరి ఉత్తమమైన రీతిలో మనము సిద్ధపడగలము.

స్వయంగా దేవునికి సంబంధించిన వాస్తవములను గుర్తించాము కాబట్టి, దాని భౌతిక మరియు ఆత్మీయ కోణములతో సహా సామాన్యముగా సృష్టికి సంబంధించిన వాస్తవములను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## సృష్టి

ఉనికిలో ఉన్న ప్రతిది ప్రధానముగా మూడు మౌలిక మండలములను కలిగియుంటుంది అని సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతశాస్త్రము మాట్లాడుతుంది. మొదటిగా, లోకాతీత మండలము అయ్యున్నది, ఇది ప్రకృతికి పైన ఉండు మండలము. మన ప్రాకృతిక లోకములో భాగముకాని విషయములను సూచించుటకు సాధారణంగా మనము ఈ పదమును ఉపయోగించునప్పటికీ, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో దీనికి మరి ఎక్కువ పారిభాషిక ఉపయోగము ఉన్నది. విశేషముగా, ఇది దేవుని మరియు ఆయన చేయు కార్యములను సంబోధిస్తుంది, ఎందుకంటే కేవలం దేవుడు మాత్రమే ప్రాకృతిక లోకము కంటే నిజముగా ఉన్నతమైనవాడు, ఎక్కువ బలముగలవాడు, మరియు అధికారముగలవాడు.

రెండవదిగా, ప్రాకృతిక మండలము ఉన్నది. ఇది ఆదికాండము 1లో దేవుడు సృజించిన లోకమైయున్నది, అనగా మనము జీవించు మరియు కార్యములు చేయు లోకము. మరియు నిస్సందేహముగా, సృష్టిలోని ఈ భాగము మానవులకు అత్యంత సుపరిచితమైన భాగమైయున్నది.

మరియు మూడవదిగా, ఆశ్చర్యకరమైన మండలము ఉన్నది, ఇది ప్రకృతిని మించిన మండలము. దేవుని ఉనికి దృష్ట్యా ఇది ప్రకృతికి పైన ఉన్నది, కాని సృష్టిలో ఒక విశేషమైన భాగముగా ప్రకృతికి ప్రక్కన ఉంటుంది. ఇది దేవదూతలు మరియు దయ్యములు వంటి అదృశ్య ఆత్మలు నివసించు స్థలమైయున్నది.

ఈ సాంప్రదాయిక అవగాహనను అనుసరించి, సృష్టిలోని వాస్తవములను గూర్చిన మన సంభాషణ రెండు భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, దేవదూతలు మరియు దయ్యములు నివసించు ఆత్మీయ మండలము క్రైస్తవ నీతిశాస్త్రముతో ఏవిధంగా అనుబంధము కలిగియున్నదో పరిగణిస్తూ, సృష్టిలోని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆశ్చర్యకరమైన విషయములను గూర్చి చూద్దాము. మరియు రెండవదిగా, మనము ప్రాకృతిక లోకమును మరియు నీతిశాస్త్రముతో దాని యొక్క అనుబంధమును గూర్చి మాట్లాడదాము. సృష్టిలోని ఆశ్చర్యకరమైన, అదృశ్య విషయములతో ఆరంభిద్దాము.

## ఆశ్చర్యకరమైన

దురదృష్టవశాత్తు, ముఖ్యముగా పాశ్చాత్య సంస్కృతులలో ఉన్న ఆధునిక క్రైస్తవులు మన చుట్టూ ఉండి మనతో పాలుపంచుకొను అదృశ్యమైన దేవదూతలు మరియు దయ్యముల పట్ల తక్కువ ఆసక్తిని చూపుతారు. మరియు ఇది ఆశ్చర్యము కలిగించకూడదు. ఎందుకంటే, మన మానవ అనుభవము ప్రధానముగా ప్రాకృతిక లోకమునకు పరిమితమైయున్నది. మనము తరచుగా ఇతర ప్రజలతో మరియు మన భౌతిక వాతావరణముతో పాలుపంచుకొనుచుంటాము, మరియు మన లోకము మరియు మన చుట్టూ జరుగు సన్నివేశములను ప్రాకృతిక సందర్భములుగా వివరించుటకు ప్రయత్నిస్తుంటాము. కాబట్టి, ఆశ్చర్యకరమైన లోకము మీద మనము చాలా అరుదుగా ఉద్ఘాటనను పెడతాము. అయితే మన జీవితములలో జరుగు విషయముల మీద దేవదూతలు మరియు దయ్యములు ప్రాముఖ్యమైన రీతిలో ప్రభావమును చూపుతాయి అను మాట వాస్తవమైయున్నది. ఫలితంగా, నైతిక నిర్ణయాలను తీసుకొనవలసిన విషయములో ఆశ్చర్యకరమైన లోకము ఒక ప్రాముఖ్యమైన పరిగణ అయ్యుంటుంది.

క్రైస్తవ నీతిశాస్త్రమునకు అనుబంధము గల రెండు వేర్వేరు శీర్షికల క్రింద సృష్టిలోని ఆశ్చర్యకరమైన విషయములను మనము పరిగణిద్దాము. మొదటిగా, ఆశ్చర్యకరమైన మండలములో నివసించు నివాసులను గూర్చి వివరించి, ప్రాకృతిక లోకముతో వారి అనుబంధమును చూద్దాము. మరియు రెండవదిగా, ఆత్మీయ పోరాటము, అనగా మన చుట్టూ మంచి చెడుల మధ్య జరుగు సార్వత్రిక సంఘర్షణ అను అంశమును చూద్దాము. ఆశ్చర్యకరమైన మండలములోని నివాసులను, అనగా దేవదూతలు మరియు దయ్యములను మొదటిగా చూద్దాము.

### నివాసులు

తర్కముగల జీవులు ఉన్న విశ్వములో మానవాళి మాత్రమే నివసిస్తుంది అని ఆధునిక విజ్ఞానము మాట్లాడుతుంది. విశ్వములోని చిన్న భాగమైన ఒక విశాలమైన నక్షత్రవీధిలోని చిన్న సూర్యుని చుట్టూ తిరుగుతున్న ఒక చిన్న గోళము మీద మనము జీవించుచున్నామని మనకు తెలుసు.

అయితే దేవదూతలు మరియు దయ్యములు అని పిలువబడు లెక్కకు మించిన ఆత్మీయ జీవులతో కూడా దేవుడు విశ్వమును నింపాడని లేఖనము బోధిస్తుంది. దేవదూతలు మరియు దయ్యములు కూడా జ్ఞానముగల, తార్కిక జీవులైయున్నవి మరియు వాటికి చిత్తములు మరియు వ్యక్తిత్వములు ఉన్నవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు ఈ జీవులను సృజించినప్పుడు, అవన్నీ — పవిత్రమైన మరియు పరిపూర్ణమైన, పరలోక రాజ్యములో దేవుని సేవించు — దేవదూతలైయుండినవి అయితే ఈ దేవదూతలలో కొన్ని ఉద్దేశ్యపూర్వకముగా దేవుని మీద తిరుగుబాటు చేసి, ఈ ఆశీర్వాద స్థితిలో నుండి శిక్షావిధిలోనికి పడిపోయినవి. దేవునికి నమ్మకముగా మిగిలియుండిన ధన్యతగల దూతలను బైబిలు సాధారణంగా దేవదూతలు అని, పతనమైన, తిరుగుబాటుచేసిన దూతలను దయ్యములు అని పిలుస్తుంది. దేవదూతలు మరియు దయ్యములు రెంటికి ప్రాకృతిక లోకములో జరుగు అనేక విషయముల మీద ప్రభావము ఉంటుంది.

మన నైతిక వాతావరణములో దేవదూతలు మరియు దయ్యములు కలిగియున్న ప్రభావములను మనము చూద్దాము. దయ్యములను గూర్చి మాట్లాడుటకు ముందు దేవదూతలను గూర్చి చూద్దాము.

దేవదూతలు దేవుని నమ్మకమైన సందేశకులుగాను, రాయబారులుగాను పనిచేస్తాయి. అవి ఆయన సందేశమును మానవులకు తెలియజేస్తాయి, మరియు దేవుని పక్షమున అవి మానవాళితో మాట్లాడతాయి. కొన్నిసార్లు ఇవి నాటకీయమైన సన్నివేశములైయుంటాయి. ఉదాహరణకు, 2 రాజులు 19:35లో, సన్హెరీబు యూదాను స్వాధీనము చేసుకొనుటను నిలువరించుటకు యెహోవా దూత ఒక రాత్రిన అష్షూరు సైన్యములోని లక్షా ఎనభై ఐదు వేల మందిని హతము చేసెను అని మనము నేర్చుకుంటాము. అయితే ఇతర సందర్భములలో దేవదూతలు మరింత సామాన్యమైన మార్గములలో పనిచేసెను అని మనము చూస్తాము. ఉదాహరణకు, దేవుని నమ్మకమైన అనుచరుల పాదములకు రాయి తగులకుండా దేవదూతలు వారిని కాపాడును అని కీర్తనలు 91:11-12 బోధిస్తుంది.

ఈ అలంకారిక ప్రశ్నను అడుగుట ద్వారా హెబ్రీ. 1:14 దేవదూతల యొక్క ప్రాముఖ్యమైన కార్యమును క్రోడీకరిస్తుంది:

> వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా? (హెబ్రీ. 1:14).

మరియు దీనికి జవాబు “అవును.” అయితే ఈ పరిచర్యకు మరియు మన నైతిక నిర్ణయాలకు మధ్య ఏమి పొంతన ఉన్నది?

ఒక విధముగా, నైతికముగా వ్యవహరించుటకు మనము ఎల్లప్పుడూ అవకాశమును కలిగియుండునట్లు దేవుని దూతలు ఎల్లప్పుడూ కార్యములు చేస్తాయి. వాటి పరిచర్య దేవుని కాపుదల మరియు సహాయమును గూర్చి మనకు మరింత నిశ్చయతను కలిగిస్తుంది. మరియు ఈ నిశ్చయత కష్టసమయములో కూడా నైతికమైన నిర్ణయములను తీసుకొనుటకు మనలను ప్రోత్సహించాలి.

ఇంతేగాక, పరలోకమందు తన దేవదూతలకు జ్ఞానమును నేర్పుటకు దేవుడు మన రక్షణను ఉపయోగించుకొనుచున్నాడు. దేవదూతలకు రక్షణ అవసరము లేదు, మరియు దయ్యములకు రక్షణ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అందుబాటులో లేదు. ఫలితంగా, రక్షణ వాటికి మర్మాత్మకమైనదిగా ఉన్నది. కాబట్టి, దేవుడు మానవాళిని రక్షించు విధానమును గమనించుట ద్వారా, దేవుని మహిమను గూర్చి అవి మరి ఎక్కువగా నేర్చుకొని, ఆయనను మరి ఉత్తమమైన రీతిలో స్తుతించగలవు.

ఎఫెసీ. 3:10తో సహా అనేక చోట్ల క్రొత్త నిబంధన దీనిని గూర్చి మాట్లాడుతుంది, అక్కడ పౌలు ఈ మాటలను వ్రాస్తున్నాడు:

> దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి... (ఎఫెసీ. 3:10).

మనము మన పాపమును ఒప్పుకొని దేవుని ద్వారా దీవించబడుచుండగా, దేవుని మార్గములను గూర్చి దేవదూతలు మరి ఎక్కువగా నేర్చుకొని, ఆయనకు మరి ఎక్కువ స్తుతిని చెల్లిస్తాయి. కాబట్టి, మనము తీసుకొను నైతిక నిర్ణయాలలో మనము పరిగణించవలసిన ప్రాముఖ్యమైన విషయములలో ఒకటి ఏమనగా, మనము తీసుకొను నిర్ణయాలు దేవదూతలు దేవుని స్తుతించునట్లు మరియు ఘనపరచునట్లు చేస్తాయి.

దేవదూతలను గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, దయ్యముల వైపుకు మరియు మన పరిస్థితిలో వాస్తవాలుగా వాటి భూమిక వైపుకు మన దృష్టిని త్రిప్పుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

దేవదూతల వలె, దయ్యములు కూడా ప్రాకృతిక మండలములో పాలుపంచుకోగలవు, మరియు మనకు హాని కలిగించుట కొరకు అవి పాలుపంచుకుంటాయి. క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడిన, క్రైస్తవుల మీద దాడిచేయుటకు దయ్యములు ఉపయోగించు అత్యంత సాధారణమైన మార్గము వారిని విగ్రహారాధన చేయునట్లు పురికొల్పుట అయ్యున్నది.

ఇతర మార్గములలో కూడా దయ్యములు మనకు హాని కలిగించగలవు అని లేఖనములు సూచిస్తాయి. ఉదాహరణకు, యోబు 1-2అధ్యాయములలో, దయ్యముల నాయకుడైన సాతాను యోబు ఆస్తులను మరియు శరీరమును నాశనము చేసి, అతని కుటుంబమును చంపుటకు అనుమతిని పొందాడు అని మనము చూస్తాము. ఇప్పుడు, ఈ అధ్యాయములలో మనము నేర్చుకొనునట్లు, ఇది యోబు జీవితము మీద ఇంత ప్రభావమును చూపుటకు సాతానుకు దేవుడు అనుమతి ఇచ్చిన ఒక అసామాన్యమైన పరిస్థితి అయ్యున్నది. ఏది ఏమైనా, ప్రాకృతిక లోకములో దయ్యములు చేయగల పనులను ఇది వ్యక్తపరుస్తుంది.

తరువాత భాగములో మనము చూడబోవుచున్నట్లు, దయ్యముల యొక్క కార్యములు మన జీవితముల మీద అనేక అంతర్భావములను కలిగించగలవు. అవి మనలను తరచుగా శోధిస్తాయి, మరియు మన నైతిక నిర్ణయముల నుండి మనలను దారిమళ్లించుటకు ప్రయత్నిస్తాయి. మరియు ఈ కారణము చేత, మన పరిస్థితిలో అవి ఒక ప్రాముఖ్యమైన వాస్తవమైయున్నవని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పుడు, ఆశ్చర్యకరమైన మండలములోని నివాసుల యొక్క కార్యముల నుండి మనము అనేక నైతిక అంతర్భావములను వెలికితీయవచ్చు. కాని మన ఉద్దేశ్యముల కొరకు, వాటి మధ్య జరుగు ఆత్మీయ పోరాటము మీద మరియు ప్రాకృతిక లోకములో అది మన జీవితములను ప్రభావితము చేయు విధానము మీద దృష్టిపెడదాము.

## ఆత్మీయ పోరాటము

సాతాను మరియు మిగిలిన దయ్యములు దేవుని మీద తిరుగుబాటు చేసిన నాటి నుండి, అవి దేవుని పరిశుద్ధ దేవదూతలతో యుద్ధము చేయుచున్నాయి. ఈ పోరాటము మంచి మరియు చెడ్డ ఆత్మల మధ్య, అనగా దేవదూతలు మరియు దయ్యముల మధ్య జరుగుతుంది కాబట్టి, దీనిని చాలాసార్లు మనము ఆత్మీయ పోరాటము అని పిలుస్తాము. ఈ పోరాటమును గూర్చి లేఖనములో అనేకమార్లు ప్రస్తావించబడింది, కాని అత్యంత సుపరిచితమైన వాక్యభాగము ఎఫెసీ. 6లో దేవుని సర్వాంగ కవచమును గూర్చి పౌలు చేసిన బోధ అయ్యున్నది. ఎఫెసీ. 6:12లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము (ఎఫెసీ. 6:12).

మన విరోధులలో ఆశ్చర్యకరమైన లోకమునకు చెందిన దయ్యపు అధికారములు, ప్రధానులు, శక్తులు మరియు సమూహములు భాగమైయున్నవి అని పౌలు ఇక్కడ సూచించాడు. ఆత్మీయ పోరాటము అనునది మంచి శక్తులు మరియు దుష్ట శక్తుల మధ్య జరుగు సంభాషణ అయ్యున్నది. అంతేగాక, దేవునికి విధేయత చూపు మార్గములను వెదకుటలో దేవదూతలు మనకు సహాయము చేయుచుండగా మరియు దయ్యములు మనలను పాపము చేయునట్లు శోధించుచుండగా ఇది నైతికమైన మార్గములలో మనలను ప్రభావితము చేస్తుంది.

మనలను అధిగమించుటకు దయ్యములు కలిగియున్న సామర్థ్యమును యేసు బలహీనపరచాడు అనునది శుభవార్త అయ్యున్నది. ఆయన మరణ పునరుత్థానముల ద్వారా, ఆయన తన విరోధులందరినీ ఇప్పటికే జయించాడు. కొలస్సీ. 2:15లో పౌలు ఈ వాస్తవమును బోధిస్తూ, ఈ ప్రోత్సాహకరమైన మాటలను వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెను;ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగాచేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను (కొలస్సీ. 2:15).**

అయితే క్రీస్తు యుద్ధమును గెలిచినప్పటికీ, దయ్యములు మనకు విరోధముగా కార్యములు చేయుటకు ఇప్పటికీ పొంచియుంటాయి. మరియు అంత్య దినమందు దేవుడు వాటికి న్యాయము తీర్చు వరకు అవి మనపై దాడి చేస్తూనే ఉంటాయి. ఈ కారణము చేత, మనము జాగ్రత్తగల సైనికులుగా ఉండి, దేవుని సర్వాంగకవచమును ధరించుకొని యుద్ధమునకు సిద్ధపడి, సాతాను శక్తులకు విరోధముగా నిలబడుటకు శక్తినిచ్చునట్లు దేవుని కృప మీద ఆధారపడాలి. ఈ ఆత్మీయ పోరాటము మన నైతిక పరిస్థితిలో నిజమైనది మరియు బలమైనది అని మనము ఎన్నడును మరచిపోకూడదు.

ఆశ్చర్యకరమైన లోకమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మనము నివసించుచున్న ప్రాకృతిక, వస్తు ప్రపంచములోని నైతిక అంతర్భావములను గూర్చి మాట్లాడుటకు సిద్ధముగా ఉన్నాము.

## ప్రాకృతిక

ప్రాకృతిక లోకములోని వివరములు పరిమితములేనివి, కాబట్టి మనము ప్రాకృతిక లోకమంతటి మీద దృష్టిపెడదాము. మొదటిగా, సృష్టియందు వాస్తవిక పరిస్థితిలో ప్రాకృతిక లోకము యొక్క స్థానమును గూర్చి మాట్లాడదాము. రెండవదిగా, మానవాళి పాపములోనికి పతనమగుట ప్రాకృతిక లోకమును ప్రభావితము చేసిన విధానములను మనము చూద్దాము. మరియు మూడవదిగా, పాపము నుండి మానవాళి యొక్క విమోచన ప్రాకృతిక లోకము మీద కలిగించిన అంతర్భావములను చర్చిద్దాము. సృష్టి అను అంశముతో, మరియు దానిలో ప్రాకృతిక లోకము పోషించు భూమికను గూర్చి మాట్లాడుతూ అరంభిద్దాము.

### సృష్టి

ఆదికాండము 1లో, భూమి మీద మానవాళి యొక్క కేంద్ర ప్రాముఖ్యతను ఉద్ఘాటిస్తూ సృష్టిలోని ప్రాకృతిక మండలము అంతటిని మోషే వర్ణించాడు. తన వృత్తాంతములో నుండి, మానవులు ప్రకృతిలో భాగమైయున్నారు అని మనము చూడవచ్చు. ఆదికాండము 2:7 ప్రకారం, దేవుడు మనలను నేలమంటి నుండి చేశాడు. మరియు మనము ప్రకృతిలో భాగమైయున్నాము కాబట్టి, మనము భద్రపరచవలసిన ఒక నైతిక బాధ్యత ఉన్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మానవులు ప్రకృతి మీద ప్రభువులు లేక అధికారులు అయ్యున్నారు అని కూడా మోషే స్పష్టము చేశాడు. మొక్కలు మరియు జంతువులతో సమముగా దేవుడు మనలను సృజించలేదు. ఆది. 1:28లోని మాటలను వినండి:

> దేవుడు [మానవాళిని] ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).

ఆది నుండే, లోకమును పాలించుటకు దేవుడు మానవులను — జీవము మరియు ఎదుగుదలను ప్రోత్సహించునట్లు దానిలో పని చేసి, ఆయనకు నివాసయోగ్యముగా ఉండు రాజ్యముగా లోకమును మార్చుటకు — పిలచాడు.

సృష్టియందు ప్రాకృతిక మండలము యొక్క వాస్తవిక స్థితిని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మానవాళి పాపములోనికి పతనమగుట వైపుకు, ప్రత్యేకముగా ప్రాకృతిక లోకము మీద అది చూపిన ప్రభావము మీదికి మన దృష్టిని త్రిప్పుదాము.

## పతనము

ఆదాము హవ్వలు పాపములోనికి పతనమైన తరువాత, మానవ జాతిని మరియు భూమిని శపించి, వాటిని భ్రష్టత్వమునకు లోపరచి దేవుడు స్పందించాడు. దీని వలన భూమి అనేక విధాలుగా మానవాళి యొక్క ప్రభుత్వమును వ్యతిరేకించింది. ఉదాహరణకు, ఆహారమును ఉత్పత్తి చేయునట్లు భూమిని సాగుచేయుట మానవాళికి కఠినమైయ్యింది. దీనిని గూర్చి మనము ఆది. 3:17-19లో  చదువుతాము, అక్కడ దేవుడు ఆదామును ఈ విధంగా శపించాడు:

> నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు; అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు; నీవు ... నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు (ఆది. 3:17-19).

ఈ శాపము వలన, ప్రాకృతిక లోకము అనేక విధాలుగా పాపము ద్వారా ప్రభావితము చేయబడింది. ప్రాకృతిక మండలము యొక్క పరిస్థితిని మనము ఈ విధంగా క్రోడీకరించవచ్చు: ప్రకృతి దేవుని శాపమును పొందుకున్నది మరియు దేవుని శాపమును అమలుపరచు సాధనమైయున్నది. అనగా, ప్రకృతి పాపము ద్వారా భ్రష్టమైపోయింది మరియు తరచుగా మనకు విరోధముగా కూడా నిలబడుతుంది. నీతిశాస్త్రములో మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రాకృతిక పరిస్థితి విషయములో ఇవి పరిగణించవలసిన ప్రాముఖ్యమైన వివరములైయున్నవి. ప్రకృతి వాస్తవముగా రూపొందించబడినదిగా లేదు; అది పాపము ద్వారా భ్రష్టమైనది కాబట్టి మన నైతిక నిర్ణయాలను సంక్లిష్టము చేస్తుంది, మరియు మనలను క్రమశిక్షణలో పెట్టుటకు దేవుడు ఉపయోగించు సాధనముగా చాలాసార్లు పని చేస్తుంది.

అదే సమయములో, పతనము వలన ప్రాకృతిక లోకము పూర్తిగా భ్రష్టమైపోలేదు. భూమి మరియు దానిలోని సమస్తము ఇప్పటికీ దేవునికి చెందినవిగా ఉన్నాయి. ఇప్పటికీ అది దేవుని మంచితనమును మరియు వైభవమును ప్రకటిస్తుంది, మరియు అనేక మంచి విషయములను మనకు అనుగ్రహించుటకు దేవుడు ఇప్పటికీ దానిని ఉపయోగిస్తాడు. కీర్తనలు 19:1లో మనము చదువునట్లు:

> ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి; అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది (కీర్తనలు 19:1).

1 తిమోతి 4:4-5లో పౌలు వ్రాసినట్లు:

> దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనినయెడల ఏదియు నిషేధింపతగినది కాదు; ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్రపరచబడుచున్నది (1 తిమోతి 4:4-5).

ప్రకృతి ఇప్పటికీ మంచిదిగా ఉన్నది. అది ఇప్పటికీ దేవుని సృష్టి అయ్యున్నది, మరియు ఇప్పటికీ మనకు పరిచర్య చేయుటకు మరియు మనలను దీవించుటకు ఆయన ఉపయోగించు మాధ్యమమైయున్నది. కాబట్టి, మనము నైతిక ప్రశ్నలను ఎదుర్కొనునప్పుడు, సృష్టిలోని భ్రష్టత్వము మరియు ఆశీర్వాదములు రెండు మన పరిస్థితిలో ప్రాముఖ్యమైన లక్షణములుగా కొనసాగుతాయని మనము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకోవాలి.

సృష్టి మరియు పాపములోనికి పతనము దృష్ట్యా ప్రకృతిని గూర్చి మనము మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు విమోచన మరియు విమోచనము చరిత్రలో ప్రాకృతిక మండలము పోషించు భూమికను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## విమోచనము

మానవాళి పాపములోనికి పడిపోయినప్పుడు, ప్రాకృతిక మండలము శపించు పరికరముగా మరియు శాపమును పొందినదిగా మారిపోయింది. కాని విమోచనములో, ఈ రెండు ప్రభావములు తిరగవ్రాయబడినవి. మానవాళికి విమోచనను సాధించుట కొరకు ప్రాకృతిక మండలములో దేవుడు కార్యములు చేయుచుండగా, ప్రాకృతిక మండలములు విమోచనను కలిగించు పరికరములుగా మారాయి. మరియు మానవాళి యొక్క



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విమోచన ద్వారా దేవుడు ప్రాకృతిక లోకములోని భ్రష్టత్వమును శుద్ధిచేయుచుండగా, అది విమోచనను పొందినదిగా కూడా అయ్యింది.

ప్రకృతి అనేక విధాలుగా విమోచనకు మాధ్యమముగా పనిచేస్తుంది. ఒక విధంగా, ప్రాకృతిక మండలములోని వస్తువులను దేవుడు విమోచన ప్రక్రియలో పరికరాలుగా ఉపయోగించుకుంటాడు. ప్రాకృతిక లోకములోని సన్నివేశములు దేవుని గొప్పదనమునకు సాక్ష్యమిచ్చునవిగా ఉంటాయి. రక్షణ కొరకు ఆయనను నమ్మటకు అవి మనకు అనేక అవకాశములను అందిస్తాయి. మరియు మన ఆత్మీయ ఎదుగుదల మరియు విజయమునకు దారితీయు పరిస్థితులలో అవి మనలను ఉంచుతాయి. మరొక వైపు, దేవుడు అద్భుతమైన విధానములలో సామాన్య, ప్రాకృతిక క్రమమును తిరగవ్రాసి, ప్రకృతిని మార్చుతాడు, తద్వారా మన విశ్వాసమును కట్టు చిహ్నములను మరియు ఆశ్చర్యకార్యములను అది మనకు అందిస్తుంది. పౌలు ఈ మాటలను వ్రాసిన రోమా. 8:28ని పరిగణించండి:

> దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము (రోమా. 8:28).

"సమస్తము" అను పదమును ఉపయోగించుట ద్వారా, ప్రతి పరిస్థితి, ప్రతి సన్నివేశము, ప్రతి జీవి, ప్రతి వస్తువు, ప్రతి తలంపు — అనగా ప్రతిదానిని — గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. మరియు దానిలో ప్రాకృతిక లోకములో ఉనికిలో ఉండు లేక జరుగు సమస్తము భాగమైయున్నది. మన ప్రయోజనము కొరకు, మన విమోచనను కొనసాగించుట కొరకు దేవుడు సమస్తమును నియంత్రించుచున్నాడు.

కాబట్టి, మనము నైతిక ఎంపికలను ఎదుర్కొనునప్పుడు, మనము ఇలాంటి ప్రశ్నలను అడగాలి, ప్రాకృతిక లోకములో నేను కలిగియున్న అనుభవములలో నుండి దేవుడు నాకు ఏమి బోధించుచున్నాడు? ప్రాకృతిక లోకములో నా పాలుపంపులు నన్ను క్రీస్తును పోలిన విధముగా ఎలా మార్చగలవు? మరియు దేవునికి మహిమను తెచ్చుటకు నేను ప్రాకృతిక లోకమును ఎలా ఉపయోగించగలను?

ఇంతేగాక, స్వయంగా ప్రాకృతిక మండలము ఒక దినమున విమోచనను పొందుతుంది. క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమిని సృజించుటకు దేవుడు భూమ్యాకాశము రెంటిని శుద్ధి చేస్తాడు. యెషయా 65:17, యెషయా 66:22, 2 పేతురు 3:13 మరియు ప్రకటన 21:1 వంటి చోట్లతో సహా అనేక చోట్లలేఖనము నూతన సృష్టిని గూర్చి మాట్లాడుతుంది. ప్రాకృతిక లోకములోని భ్రష్టత్వము క్రీస్తు రాకడ యందు మానవాళి యొక్క విమోచన పూర్తగు వరకు కొనసాగుతుంది అని ఇట్టి వాక్యభాగములు సూచిస్తాయి. ఆ సమయమందు, ఆది నుండి భూమి కొరకు దేవుడు నియమించిన మహిమకరమైన గమ్యమునకు అది



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చేరుతుంది. దీనిని గూర్చి రోమా. 8:19, 21లో పౌలు వ్రాశాడు, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకులోనయిన దాస్యములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణకలదై[యున్నది]... (రోమా. 8:19, 21).

దేవుడు ప్రాకృతిక లోకమును విమోచించుచున్నాడు అను వాస్తవము దానికి ఆయన గొప్ప విలువను ఇస్తాడు అను విషయమును సూచిస్తుంది. కాబట్టి, మనము నైతిక నిర్ణయములను తీసుకొనుచుండగా, మన ఎంపికలు ప్రాకృతిక సృష్టిని ఏ విధంగా ప్రభావితము చేస్తాయి అను విషయమును కూడా మనము పరిగణించవలసిన అవసరము ఉన్నది. అనగా మనము ఇలాంటి ప్రశ్నలను అడగాలి: నేను తీసుకొను నిర్ణయములు ప్రాకృతిక లోకము మీద ఎలాంటి ప్రభావమును చూపుతాయి? భూమి మీద మానవాళి యొక్క ఆధిపత్యమును నేను ఎలా పెంచగలను? దేవుని మహిమగల సాన్నిధ్యమునకు యోగ్యమైన లోకమును నేను ఎలా సిద్ధపరచగలను? మనము ఒక నైతిక ప్రశ్నను ఆశ్రయించు ప్రతిసారి, సృష్టి మనలను ప్రభావితము చేయు మార్గములను మనము పరిగణలోనికి తీసుకోవాలి. మరియు మన క్రియలు సృష్టిని ప్రభావితము చేయు విధానమును కూడా మనము జ్ఞాపకముంచుకోవాలి.

స్వయంగా దేవునిని గూర్చిన మౌలిక వాస్తవములను, సృష్టిని గూర్చిన సామాన్య వాస్తవములను మనము గుర్తించాము కాబట్టి, దేవుని సృష్టిలో అత్యంత ప్రాముఖ్యమైన మానవాళికి సంబంధించిన వాస్తవాలను పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## మానవాళి

మానవాళికి సంబంధించిన వాస్తవములను మనము రెండు మార్గములలో చూద్దాము. మొదటిగా, సమాజము యొక్క నేపథ్యములో మానవాళిని పరిగణించి, ఇతరులతో జీవించుటకు మనము చేయు ప్రయత్నములకు సంబంధించిన వాస్తవములను చూద్దాము. మరియు రెండవదిగా, మనతో మనము జీవించుటకు చేయు ప్రయత్నముల మీద దృష్టిపెడుతూ, వ్యక్తులుగా మానవులను గూర్చి మాట్లాడదాము. మన నేపథ్యములోని ప్రాముఖ్యమైన లక్షణముగా మానవ సమాజము వైపుకు ఇప్పుడు మన దృష్టిని త్రిప్పుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సమాజము

మన క్రైస్తవ నీతిశాస్త్ర అధ్యయనమునకు అనుబంధముగల సమాజములోని మూడు కోణములను మనము చూద్దాము. మొదటిగా, మానవ సమాజము యొక్క సామూహిక ఏకత్వమును, అనగా మానవ జాతిని దేవుడు ఐక్య గుంపుగా చూచు విధానమును పరిగణిద్దాము. రెండవదిగా, మన మానవ అనుభవముల యొక్క సామ్యమును గూర్చి క్లుప్తంగా మాట్లాడదాము. మరియు మూడవదిగా, మనము మానవ సమాజమును ప్రస్తావిద్దాము. దేవుని ఎదుట నిలబడుచుండగా మానవ సమాజము యొక్క ఏకత్వమును మొదట చూద్దాము.

### ఏకత్వము

మానవాళి యొక్క సామూహిక ఏకత్వమును గూర్చి మనము చేయు సంభాషణలో, సాంస్కృతిక ఆజ్ఞను సృష్టియందు మానవాళికి ఇవ్వబడిన సామూహిక బాధ్యతగా మాట్లాడదాము. మరియు పతనమును గూర్చి సామూహిక పరిణామాలను కలిగించిన మానవ జాతి యొక్క సామూహిక వైఫల్యముగా మాట్లాడదాము. చివరిగా, విమోచనను గూర్చి మానవ సమాజము యొక్క సామూహిక పునర్నిర్మాణముగా మాట్లాడదాము. సృష్టిలో మానవాళి యొక్క సామూహిక బాధ్యత, అనగా సాంస్కృతిక ఆజ్ఞను గూర్చి ముందుగా ఆలోచన చేద్దాము.

మునుపటి పాఠములో, సాంస్కృతిక ఆజ్ఞను గూర్చి మానవ సంస్కృతి యొక్క పురోగమనము ద్వారా మానవులు ఆయన రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేయమని దేవుడు ఇచ్చిన ఆజ్ఞ అని పిలచాము. ఆదాము హవ్వలు సృజించబడినప్పుడు ఈ ఆజ్ఞ సూటిగా వారికి ఇవ్వబడింది. ఆది. 1:28లో మన మొదటి తల్లిదండ్రులతో దేవుడు పలికిన మాటలను వినండి:

> మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి (ఆది. 1:28).

అవును, భూగోళము అంతటిని ప్రజలు మరియు సంస్కృతులతో నింపునట్లు ఆదాము తండ్రిగా హవ్వ తగినంతమంది పిల్లలను కనాలని దేవుడు ఏనాడు ఉద్దేశించలేదు. బదులుగా, మానవుల యొక్క అనేక తరములలో వారు మొదటి తరమువారిగా ఉండాలని ఆయన కోరాడు. మరియు మానవ జాతి సామూహికముగా ఈ ఆజ్ఞను నెరవేర్చాలని ఆయన కోరాడు.

ఫలితంగా, మానవులందరు ఒకరితో ఒకరు ఏకత్వము కలిగియున్నారు. అనగా, భూమిని నింపి లోపరచుకొను ఈ బాధ్యతను దేవుడు మానవజాతికి ఏక సామూహిక బాధ్యతగా ఇచ్చాడు. అయితే సాంస్కృతిక ఆజ్ఞలోని ప్రతి చిన్న విషయమును దేవుడు ప్రతి వ్యక్తికి పురమాయించలేదు. సాంస్కృతిక ఆజ్ఞ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పునరుత్పత్తి చేయుటకు మరియు సంస్కృతులను కట్టుటకు మానవాళి అంతటిని బద్ధులనుగా చేస్తుంది. మరియు ఒక వ్యక్తి యొక్క నైతిక బాధ్యత అతని లేక ఆమె పనిని చేయుట, మరియు ఈ సామూహిక పనిని చేయుటకు మానవాళి అంతటితో సహకరించుట అయ్యున్నది.

సాంస్కృతిక ఆజ్ఞలో మానవ జాతి యొక్క ఈ సామూహిక ఏకత్వము నీతిశాస్త్రమును గూర్చి మనకు ఒక ప్రాముఖ్యమైన విషయమును బోధిస్తుంది. ఆది నుండే, వ్యక్తిగత నిర్ణయములను తీసుకొనునప్పుడు మానవులు ఇతరులను పరిగణలోనికి తీసుకోవాలని దేవుడు ఉద్దేశించాడు. మన నిర్ణయాలు వారి మీద ఎలాంటి ప్రభావమును చూపుతాయో, మరియు దేవుని రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేయు సామూహిక బాధ్యతను మనము ఎలా సాధించగలమో మనము పరిగణించాలి.

మానవాళి యొక్క సామూహిక బాధ్యతను మనస్సులో ఉంచుకొని, మానవ జాతి పాపములోనికి పడిపోయినప్పుడు మన సామూహిక వైఫల్యము అను అంశమును గూర్చి ఇప్పుడు మాట్లాడదాము.

దేవుడు ఆదాము హవ్వలను సృజించినప్పుడు, వారికి ఆయన సాంస్కృతిక ఆజ్ఞ అను సామూహిక పనిని పురమాయించాడు. మరియు ఆ పని యొక్క సాఫల్యతకు తోడ్పడు వ్యక్తిగత భూమికలను కూడా ఆయన వారికి పురమాయించాడు. తరువాత, పతనములో, ఆదాము హవ్వలు ఇరువురు వారికి ఇవ్వబడిన వ్యక్తిగత బాధ్యతలను ఉల్లంఘించారు, మరియు ఆ క్రమములో వారికి ఇవ్వబడిన సామూహిక బాధ్యతను కూడా ఉల్లంఘించారు.

ఈ విధంగా, పతనమందు వ్యక్తులుగా ఆదాము హవ్వల పాపములు మాత్రమే భాగమైయుండలేదుగాని, వారి మధ్య అనుబంధము, అనగా దేవుడు నియమించిన కుటుంబ వ్యవస్థ కూడా కుంటుపడిపోయింది. కాబట్టి మానవ జాతి దేవునిపై తిరుగుబాటు విషయములో ఐక్యమైపోయింది.

పతనము సామూహిక వైఫల్యము అను వాస్తవము క్రైస్తవ నీతిశాస్త్రము కొరకు సుదీర్ఘమైన అంతర్భావములను కలిగించింది. అనగా వ్యక్తులుగా నైతికముగా ఉండు బాధ్యత మాత్రమేగాక, ఇతరుల నైతికతను కూడా పెంపొందించు బాధ్యత మనకు ఉన్నదని అర్థము. మనము కుటుంబములను మరియు సమాజములను రూపొందించి, ఆ అనుబంధములలో నైతిక అలవాట్లను స్థిరపరచాలని అది చూపుతుంది. మరియు ఆ అనుబంధముల ద్వారా మనకు కలుగు శోధనలను గూర్చి మనము అవగాహన కలిగియుండాలని అది మనకు బోధిస్తుంది.

ఇప్పటి వరకు మనము మానవాళి యొక్క సామూహిక బాధ్యతను మరియు ఆ బాధ్యతను నెరవేర్చుటలో మన సామూహిక వైఫల్యమును మనము పరిగణించాము కాబట్టి, ఇప్పుడు మానవాళి పాపములోనికి పతనమగుట వలన కలిగిన సామూహిక పరిణామాల వైపుకు మన దృష్టిని త్రిప్పవలసియున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పతనము యొక్క సామూహిక పరిణామాలను అర్థము చేసుకొనుటకు, దేవుడు ఆదాము హవ్వలను సృజించినప్పుడు, ఆయన వారితో నిబంధనను చేశాడు అని గుర్తుంచుకొనుట సహాయకరముగా ఉంటుంది. ఇతర విషయములతో పాటు, ఈ నిబంధన ఆదాము హవ్వలు దేవునికి విధేయత చూపాలని కోరింది, మరియు వారి విధేయత లేక అవిధేయత వలన కలిగిన పరిణామాలను నిర్వచించింది. అయితే ఈ నిబంధన వ్యక్తులుగా ఆదాము హవ్వలతో దేవుని అనుబంధమును మాత్రమే నిర్వచించలేదు. బదులుగా, ఇది ఆదాము హవ్వలను కలిపి పాలించింది. వాస్తవానికి, ఇప్పటి వరకు ఉనికిలో ఉండిన ప్రతి మానవుడు మరియు భవిష్యత్తులో జన్మించు ప్రతి మానవుడు ఈ నిబంధనలో భాగమైయున్నాడు అని లేఖనము బోధిస్తుంది.

కాబట్టి, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తిని ఆదాము హవ్వలు దేవుని నిబంధనను ఉల్లంఘించినప్పుడు, వారి అవిధేయత యొక్క పరిణామాలు కేవలం వారి మీద మాత్రమేగాక, వారి సంతతి అంతటి మీద కలిగాయి. మానవ జాతి యొక్క సామూహిక ఏకత్వము వలన, ఈ ఒక్క అపరాధము మానవ జాతిలోని ప్రతి వ్యక్తిని నిబంధన శాపములలోనికి నెట్టింది. రోమా. 5:18లో పౌలు దీనిని క్రోడీకరించినట్లు:

> కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో...(రోమా. 5:18).

దీనిలో యేసు ఒక మినహాయింపు అయ్యున్నాడు, ఎందుకంటే ఆయన సాధారణ మానవ పునరుత్పత్తి ప్రక్రియలో ఆదాము హవ్వలకు పుట్టలేదుగాని, మరియ గర్భమున పరిశుద్ధాత్మ ద్వారా కలిగాడు. ఆదాము పాపము చేసినప్పుడు ప్రతి ఇతర మానవుడు నిబంధన శాపములలో పడిపోయాడు.

పతనమునకు పరిణామముగా, మనలో మిగిలినవారంతా మరణము అను దేవుని శాపము క్రింద పుట్టి, నిత్య తీర్పుకు పాత్రులమయ్యాము. అపరాధము మరియు శిక్షావిధితో జన్మించుటతో పాటుగా, మనము భ్రష్టులముగా కూడా జన్మించి, పాపముతో నిండుకొనినవారమై ఏ మేలు చేయుటకు సామర్థ్యము లేనివారిగా ఉన్నాము. రోమా. 8:7-8లో పౌలు వ్రాసినట్లు:

> ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు (రోమా. 8:7-8).

వాస్తవానికి, పతనము యొక్క పరిణామాలు ఎంత తీవ్రమైనవి అంటే, దేవుని విమోచన కార్యము లేకుండా, మనము నిజముగా నైతికమైన దేనినైనా ఆలోచించుటకు, చెప్పుటకు లేక చేయుటకు మనకు అవకాశము లేదు.

మనము పాపము ద్వారా బహుగా భ్రష్టమైపోయాము కాబట్టి, మనము ఎల్లప్పుడూ మన నైతిక ప్రవృత్తులను మరియు సహజ జ్ఞానమును ప్రశ్నించవలసియుంటుంది. మన హృదయములు ఎల్లప్పుడు మనలను నైతిక పవిత్రతలోనికి నడిపిస్తాయి అని ఊహిస్తూ, మనము కేవలం మన హృదయమును అనుసరించకూడదు.

పాపమను ఈ సార్వత్రిక సమస్య వలన కలుగు మరొక పరిణామము ఏమనగా, మానవ జాతి దేవుడు ఉద్దేశించిన విధముగా సాంస్కృతిక ఆజ్ఞను నెరవేర్చలేదు. మనము లోకమంతటా మానవ నాగరికతలను కట్టి వాటిని వ్యాపింపజేస్తాము, కాని మనలో ఉండు పాపము దేవుని ఘనపరచు మరియు మహిమపరచుటకు విఫలమైయ్యే విధానములో వాటిని నిర్మించునట్లు చేస్తుంది.

భూమి మీద దేవుని రాజ్యమును కట్టు బాధ్యతలో మనము ఒకరికొకరము సహాయము చేసుకోవలసియున్నది, కాని పాపమను భ్రష్టత్వము మనలను ఆటంకములుగా మార్చివేస్తుంది. ఫలితంగా, మనము దేవునికి మహిమను తెచ్చుటకు ప్రయత్నించుచుండగా, ఆయన రాజ్యమును కట్టుటకు అనుకూలమైన రీతులలో మనము పనిచేయుట మాత్రమేకాదుగాని, పాపమును మనము చాలా జాగ్రత్తగా పరిశీలన చేయవలసియుంటుంది. మనము మన సొంత ఉద్దేశములు మరియు ప్రవర్తనలతో పాటుగా మన చుట్టూ ఉన్న ప్రజలవి కూడా పరీక్షించి, రుజువు చేయవలసియున్నది.

మానవాళి యొక్క సామూహిక బాధ్యత మరియు సామూహిక వైఫల్యమును, మరియు ఆ వైఫల్యము యొక్క సామూహిక పరిణామాలను పరిగణించాము కాబట్టి, ఇప్పుడు మానవ సామాజిక నిర్మాణముల యొక్క సామూహిక పునర్నిర్మాణమును చూద్దాము.

ఆధునిక లోకములో, క్రైస్తవులు రక్షణలోని వ్యక్తిగత విషయములు — అనగా పాపక్షమాపణ, వ్యక్తిగత ప్రజల కొరకు నిత్య జీవము వంటివి — మీద దృష్టిపెట్టుట సామాన్యమైన విషయమే. అయితే మన మునుపటి పాఠములో మనము చూసినట్లు, అనేకమంది వ్యక్తిగత విశ్వాసులను రక్షించుట మాత్రమే సృష్టి కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళిక కాదు. బదులుగా, అది ఒక రాజ్యమును కట్టుట అయ్యున్నది; ఒక నూతన సామాజిక నిర్మాణమును మరియు నూతనపరచబడిన ప్రజలు నివసించు క్రొత్త సమాజమును కట్టుట అయ్యున్నది. 1 పేతురు 2:9లో పేతురు సంఘమును సామూహిక పదములలో వర్ణించిన విధానమును వినండి:

> అయితే మీరు...ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును,
> పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు (1 పేతురు 2:9).

దేవుడు కేవలం వ్యక్తులను మాత్రమే విమోచించుట లేదు. బదులుగా, ఆయన ప్రజలను, యాజకత్వమును, ఒక దేశమును విమోచించుచున్నాడు. అనగా, ఆయన వ్యక్తులను విమోచించుచున్నాడు మరియు వారిని విమోచించబడిన సమాజములలో ఉంచుచున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు మన రాజైయున్నాడు అని, మరియు మనము ఆయన రాజ్యమైయున్నామని మనందరికీ తెలుసు. మరియు నేడు కూడా ఆయన తన ప్రజల కొరకు కుటుంబములు మరియు సంఘ స్థానములు వంటి సామాజిక మరియు అధికారిక వ్యవస్థలను నియమించాడని మనమంతా గుర్తిస్తాము. మరియు భవిష్యత్తులో యేసు తిరిగివచ్చినప్పుడు, సామూహిక సమాజిక వ్యవస్థలు కూడా పూర్తిగా విమోచించబడతాయి. మనము తీసుకొను నైతిక నిర్ణయముల కొరకు ఈ వాస్తవములు చాలా ప్రాముఖ్యమైయున్నవి. మనము కేవలం మన వ్యక్తిగత విమోచన మీద మాత్రమే దృష్టిపెట్టకూడదుగాని, భూమి మీద దేవుడు కట్టుచున్న గొప్ప రాజ్యములో భాగములైయున్న కుటుంబములు, సంఘములు, మరియు దేశముల వంటి దైవికమైన సామాజిక వ్యవస్థలను నిర్వహించుట మీద కూడా దృష్టిపెట్టాలి.

దేవునితో వ్యవహరించుటలో మానవ జాతి యొక్క సామూహిక ఏకత్వమును గూర్చి ఇప్పటి వరకు మనము వివరించాము కాబట్టి, ఇప్పుడు మన మానవ అనుభవములలోని సామ్యములకు సంబంధించిన వాస్తవములను మనము పరిగణించాలి.

## సామ్యము

మానవ జాతిలో, మనము అనేక చిన్న గుంపులుగా విభాగించబడ్డాము. మనము దేశములు, సంస్కృతులు, ఉప-సంస్కృతులు, సంఘములు, కుటుంబములు మొదలగువాటిలో భాగమైయున్నాము. మన చరిత్రలు కొందరు వ్యక్తుల యొక్క జీవితచరిత్రలు మాత్రమే కాదుగాని, దేశములు మరియు ప్రజల సమూహములను గూర్చిన కథనములైయున్నవి. మనము కుటుంబములు మరియు దేశములు వంటి సామాజిక వ్యవస్థలలో జీవిస్తూ మనలను మనము నిర్వహించుకుంటాము. మరియు  వస్త్రధారణ, ఆహారము, సంగీతము, కళ, నిర్మాణములు, మరియు మొదలగువాటితో మనలను ఐక్యపరచు పంచుకొను సంస్కృతులు ఉన్నాయి. ఈ సామాజిక గుంపులలో, గుంపును ఐక్యపరచు కొన్ని ప్రాధమికమైన పోలికలు ఉన్నాయి. మనము నైతిక నిర్ణయములను తీసుకొనునప్పుడు ఈ పోలికలు మరియు భిన్నత్వములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.

ఈ ఆలోచనల యొక్క ఒక క్లుప్త సారాంశమును మనము 1 కొరింథీ. 9:20-22లో కనుగొంటాము, అక్కడ పౌలు ఈ మాటలను వ్రాశాడు:

> ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించుకొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానివలె ఉంటిని…ఏ విధముచేతనైనను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కొందరిని రక్షింపవలెనని అందరికి అన్నివిధముల వాడనైయున్నాను (1 కొరింథీ. 9:20-22).

మన చుట్టు ఉన్న ప్రజల యొక్క అనుభవములకు అనుగుణంగా మన ప్రవర్తనను అనువర్తించుకొనుట ఎంతో ప్రాముఖ్యమైయున్నదని పౌలు బోధించాడు. తాను నివసించిన మానవ సామాజిక నేపథ్యములకు పరిగణనిచ్చి, తాను చూసినదానికి అనుగుణంగా అతడు తన ప్రవర్తనను మార్చుకున్నాడు. ఉదాహరణకు, యూదుల నేపథ్యములలో అతడు యూదా సంప్రదాయములను అనుసరించాడు, మరియు అన్యజనుల నేపథ్యములలో అన్యజనుల ఆచారములను అనుసరించాడు. అవును, లేఖనము బోధించు ఏ విషయమును కూడా ఉల్లంఘించకుండా అతడు జాగ్రత్తపడ్డాడు. అయితే తనకు సాధ్యమైనంత వరకు, అతడు దేవుని ధర్మశాస్త్రమును తన చుట్టూ ఉన్న ప్రజల యొక్క అనుభవములకు అనువర్తించుటకు ప్రయత్నించాడు. అతని ఉదాహరణను అనుసరించి, మనము కూడా ఇలానే చేయాలి.

దేవుని ఎదుట మానవ జాతి యొక్క సామూహిక ఏకత్వము, మన మానవ అనుభవాలలో సామ్యము యొక్క ప్రాముఖ్యతను గూర్చి మనము మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు మానవ జాతిలో సభ్యులుగా, లేక చిన్న గుంపుగా, లేక వ్యక్తులుగా సమాజము అను అంశమును, మనము ఒకరితో ఒకరము చేయు సామాన్య సంకర్షణలకు సంబంధించిన వాస్తవములను పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## సమాజము

సమాజము అను అంశమును మనము రెండు భాగములుగా విభాగిద్దాము. మొదటిగా, మానవులు ఒకరి మీద ఒకరు కలిగియుండు ప్రభావమును మనము పరిగణిద్దాము. మరియు రెండవదిగా, మనము ఒకరి కొరకు ఒకరు కలిగియున్న బాధ్యతలను గూర్చి మాట్లాడదాము. తమ సమాజములలో వ్యక్తులు ఇతరుల మీద కలిగియున్న ప్రభావమును చూస్తూ ఆరంభిద్దాము.

వ్యక్తుల యొక్క నిర్ణయాలు మరియు కార్యములు వారి చుట్టు ఉన్న ప్రజల మీద ప్రభావము చూపుతాయి అను విషయములో ఎలాంటి సందేహము లేదు. ఈ నిర్ణయాలు మరియు కార్యములు లేఖన బోధనలకు అనుగుణంగా ఉన్నప్పుడు, దేవుని మహిమపరచు విధముగా అవి ఇతరులను ప్రభావితము చేస్తాయి. అవి అలా లేనప్పుడు, పాపము చేయు విధముగా ఇతరులను ప్రభావితము చేస్తాయి. మన సమాజములో ఉన్న ఇతరులను మనము లెక్కలేనన్ని విధానములలో ప్రభావితము చేస్తాము. కాని ఈ పాఠములో, విశ్వాసులు సంఘములో ఒకరి మీద ఒకరు కలిగియుండు ప్రభావమును చర్చించుట మీద దృష్టిపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

1 కొరింథీ. 12:26-27లో మానవ శరీరము అను రూపకమును ఉపయోగిస్తూ క్రైస్తవులు ఒకరి మీద ఒకరు కలిగియుండు ప్రభావమును గూర్చి పౌలు వర్ణించాడు. అతడు వ్రాసిన మాటలను వినండి:

> కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితోకూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడ సంతోషించును. అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమై యుండి వేరు వేరుగా అవయవములై యున్నారు (1 కొరింథీ. 12:26-27)

ఈ వాక్యభాగములో, క్రైస్తవులు ఒకరిని ఒకరు గౌరవించాలని ఘనపరచాలని పౌలు బోధించాడు, ఎందుకంటే లోకములో ఒక క్రైస్తవునికి జరుగు విషయము ప్రతి విశ్వాసిని ప్రభావితము చేస్తుంది. ఈ భావనలో మనము ఒకరి మీద ఒకరము కలిగియుండు ప్రభావము చాలా విశాలమైనది, కాబట్టి మనము నిర్ణయములను తీసుకొను ప్రతిసారి సంఘము అంతటిని పరిగణలోనికి తీసుకోవాలి. మన కార్యములు ఇతర విశ్వాసుల మీద చూపు ప్రభావమును నిర్ధారించగలవారముగా, వారికి హాని కలిగించక వారికి మేలు కలిగించు నిర్ణయములను మనము తీసుకొని, వారు నైతికమైన విధానములలో ప్రవర్తించునట్లు పురికొల్పాలి.

1 కొరింథీ. 8లో పౌలు దీనికి ఒక బలమైన ఉదాహరణను ఇస్తూ, విగ్రహములకు అర్పించిన ఆహారమును గూర్చి కొన్ని ఉపదేశములను ఇచ్చాడు. సాధారణంగా, క్రైస్తవులు ఈ ఆహారమును తినవచ్చు అని అతడు బోధించాడు. అయితే ఒక షరతును జోడిస్తూ, ఈ ఆహారమును తినుట ఇతర విశ్వాసులు విగ్రహారాధన అను పాపములోనికి పడిపోవుటకు దారితీస్తున్నట్లయితే, క్రైస్తవులు అట్టి ఆహారములను విసర్జించాలని అతడు చెప్పాడు. 1 కొరింథీ 8:13లో పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> కాబట్టి భోజనపదార్థమువలన నా సహోదరునికి అభ్యంతరము కలిగినయెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను (1 కొరింథీ. 8:13).

మన నిర్ణయాలు బైబిలానుసారమైనవిగా ఉండుటకు, మన కార్యములు ఇతరుల మీద చూపు ప్రభావమును పరిగణించువారముగా మనముండాలి.

మనము ఒకరి మీద ఒకరము కలిగియుండు ప్రభావము యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నాము కాబట్టి, ఇప్పుడు మనము ఒకరి కొరకు ఒకరము కలిగియున్న బాధ్యతలు అను అనుబంధిత అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. ఇతరుల మీద మనము కలిగియుండు ప్రభావమును గూర్చి మనము చర్చించిన విధముగానే, సంఘములో మనము ఒకరి పట్ల ఒకరము కలిగియున్న బాధ్యతల మీద విశేషముగా దృష్టిపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము ఒకరి పట్ల ఒకరము కలిగియున్న బాధ్యతలను గూర్చి లేఖనము అనేక చోట్ల బోధిస్తుంది. కాబట్టి, ఉదాహరణ కొరకు, మనము ఒకరినొకరము ప్రేమించవలెను అని ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ మీద దృష్టిపెడదాము. లేఖనములో ఈ ఆజ్ఞ తరచుగా ప్రస్తావించబడింది, కాని తన మొదటి పత్రికలో యోహాను దీనిని గూర్చి మాట్లాడిన విధానమును మనము చూద్దాము. 1 యోహాను. 3:11-18లోని మాటలను వినండి:

> మనమొకని నొకడు ప్రేమింపవలెనను నది మొదటనుండి మీరు వినిన వర్తమానమేగదా ... ఆయన మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము. ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము (1 యోహాను 3:11-18).

యేసు మనలను ప్రేమించిన విధముగానే మనము ఒకరినొకరము ప్రేమించుకొను బాధ్యత కలిగియున్నాము అని యోహాను సూచించాడు. మరియు ఈ బాధ్యత మన జీవితమంతటిని ఆవరిస్తుంది. ఇది మన సమయమును, మన డబ్బును, మన ఆస్తులను, మన జీవితములను కూడా కోరుతుంది. మరియు ఈ బాధ్యత మన నైతిక నిర్ణయాలన్నిటిలో ప్రతిబింబించబడవలసియున్నది.

మానవ సమాజములో ఇతరులతో జీవించుటకు సంబంధించిన వాస్తవాలను గూర్చి ఇప్పటి వరకు మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు వ్యక్తులుగా మన వైపుకు దృష్టిని మళ్లించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## వ్యక్తులు

మనము ఇంతకు ముందు చూసినట్లుగా, మానవులు అనేక సామాన్యమైన విషయములను కలిగియున్నారు. మనమంతా ఒకే దేవునికి బాధ్యులమైయున్నాము. మనము ఒకే ప్రాకృతిక లోకములో జీవిస్తూ, అవే ఆశ్చర్యకరమైన శక్తుల ద్వారా ప్రభావితము చేయబడుతున్నాము. మరియు మన వంటి అనేకమందితో మనము మన సమాజములలో జీవించుచున్నాము. అయితే అనేక ప్రాముఖ్యమైన మార్గములలో ప్రతి వ్యక్తి విశేషమైనవానిగా ఉన్నాడు. మనమంతా విభిన్నమైన వ్యక్తిత్వములను, విభిన్నమైన చరిత్రలను, విభిన్నమైన సామర్థ్యములను, మొదలగువాటిని కలిగియున్నాము. మనము నైతిక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎంపికలను ఎదుర్కొనునప్పుడు ఈ వ్యక్తిగత భిన్నత్వములు మనము పరిగణించవలసిన ప్రాముఖ్యమైన భిన్నత్వములైయున్నవి.

వ్యక్తులుగా మానవాళికి సంబంధించిన నాలుగు రకముల వాస్తవములను గూర్చి మనము మాట్లాడదాము. మొదటిగా, మనము వ్యక్తిగత స్వభావమును గూర్చి మాట్లాడదాము. రెండవదిగా, ప్రతి వ్యక్తి ఎదుర్కొను అనుభవముల యొక్క ప్రాముఖ్యతను మనము ప్రస్తావిద్దాము. మూడవదిగా, మానవ శరీరము మరియు దాని యొక్క ప్రభావము అను అంశమును గూర్చి మాట్లాడదాము. మరియు నాల్గవదిగా, ప్రతి వ్యక్తికి దేవుడు పురమాయించిన భూమికల యొక్క ప్రాముఖ్యతను మనము పరిగణిద్దాము. మన సందర్భములో వ్యక్తిగత స్వభావము ప్రాముఖ్యమైన వాస్తవమైయున్నది అని చూస్తూ ఆరంభిద్దాము.

## స్వభావము

స్వభావమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, వ్యక్తిగత ఇష్టములు మరియు శోధనలు, అలాగే మన పవిత్రీకరణ వంటి విషయములు మన మనస్సులో ఉంటాయి. మనలో ప్రతి ఒక్కరికి కొన్ని బలములు మరియు బలహీనతలు ఉన్నాయి మరియు మనలో ప్రతి ఒక్కరము పరిశుద్ధాత్మతో విశేషమైన వ్యక్తిగత అనుబంధమును కలిగియున్నాము. మరియు దేవుని ఘనపరచు నిర్ణయములను తీసుకొను మన సామర్థ్యమును మరియు నిర్ణయములను ఈ విషయములు ప్రభావితము చేస్తాయి.

వ్యక్తిగత స్వభావమునకు సంబంధించిన విషయములతో పాటుగా, నైతిక నిర్ణయములను తీసుకొనునప్పుడు మనము ప్రతి వ్యక్తి యొక్క అనుభవాలను కూడా పరిగణలోనికి తీసుకోవాలి.

## అనుభవాలు

వ్యక్తిగత అనుభవాలు వేలిముద్రలను పోలియున్నవి. వేలిముద్రలు అన్ని తోరణాలు, ఉచ్చులు మరియు గుచ్చాలు వంటి నమూనాలను రూపొందించు రేఖలను కలిగియుంటాయి. మరియు ప్రతి ఒక్కరి వేలిముద్రలలో ఈ సామాన్య విషయములు ఉన్నప్పటికీ, ప్రతి వేలిముద్ర విశేషమైనది.

మన అనుభవముల విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. మన అనుభవాలలో ఎక్కువ శాతం చాలా సామాన్యమైనవైయున్నవి, కాని అనుభవాల యొక్క మిశ్రమము ప్రతి వ్యక్తికి భిన్నముగా ఉంటుంది. మన అనుభవముల కోవలో, మన వారసత్వము, మన పరిపక్వత, మన విద్య, మన అవకాశములు, మన స్థాయి మరియు స్థితి, మరియు అవును, మనము ఆలోచించు, చెప్పు లేక చేయు దేనినైనా చేర్చవచ్చు. మరియు మన నైతిక పరిస్థితిలో లక్షణములుగా, ఈ అనుభవములు మన నైతిక బాధ్యతలను పాక్షికముగా నిర్ధారిస్తాయి.

ఇప్పుడు, ఒక భావనలో, మనమంతా ఒకే శోధనను, అనగా దేవుని ధర్మశాస్త్రమును ఉల్లంఘించు శోధనను ఎదుర్కొంటాము. అయితే మనలో ప్రతి ఒక్కరము ఈ శోధనను విభిన్నమైన విధములుగా

అనుభవిస్తాము. ఉదాహరణకు, మనమంతా దొంగతనము చేయునట్లు శోధించబడతాము, కాని ఈ శోధనలోని ఇతర వివరములు మనందరికీ వేరుగా ఉండవచ్చు. మరియు మనమంతా లైంగికముగా శోధించబడతాము, మరియు ఒకొక్క వ్యక్తి శోధింపబడు విధానము భిన్నముగా ఉండవచ్చు. కాబట్టి, క్రైస్తవ నీతిశాస్త్రము అను అంశమును మనము ఆశ్రయించినప్పుడు, మనలో ప్రతి ఒక్కరము ఒక విశేషమైన ఆత్మీయ పోరాటమును పోరాడుచున్నాము అని గుర్తించవలసిన అవసరము ఉన్నది. మరియు మన విశేషమైన పోరాటముల వివరములు మనము పరిగణించవలసిన ప్రాముఖ్యమైన వాస్తవములైయున్నవి.

ఉదాహరణకు, మన వారసత్వము విషయములో, మనమంతా మన తల్లిదండ్రులను గౌరవించవలసియున్నది. కాని మనందరి తల్లిదండ్రులు ఒకరు కాదు. బదులుగా, మనమంతా మన తల్లితండ్రులను గౌరవించాలి. మరియు పరిపక్వత విషయములో, మన వయస్సు పెరుగుతున్న కొలది మన తల్లిదండ్రులను గౌరవించవలసిన విధానము మారుతుంది. మనము యౌవ్వనులముగా ఉన్నప్పుడు, వారికి విధేయత చూపుట ద్వారా మరియు మర్యాదను ఇచ్చుట ద్వారా మనము వారిని గౌరవించాలి. మనము పరిపక్వత చెంది మన తల్లిదండ్రులు ముసలివారైనప్పుడు, మనము వారి భౌతిక అవసరతలను తీర్చుతు వారిని సంరక్షించుట వంటివాటి ద్వారా విభిన్నమైన విధానములలో వారిని గౌరవించవలసియున్నది. ప్రతి అనుభవము ఏదో ఒక విధముగా మనకు ప్రత్యేకించబడిన ఒక బాధ్యతను మన ముందుంచుతుంది. మరియు మనము నైతిక ప్రశ్నలను ఎదుర్కొనునప్పుడు, ఇవి మనము పరిగణించవలసిన ప్రాముఖ్యమైన వాస్తవములైయున్నవి.

స్వభావము మరియు వ్యక్తిగత అనుభవములను గూర్చిన ఈ అవగాహనలను మనస్సులో ఉంచుకొని, మానవ శరీరమునకు సంబంధించిన వాస్తవములు మరియు అవి మన నైతిక పరిస్థితి మీద చూపు ప్రభావములను మనము చూడవలసియున్నది.

## శరీరము

నైతిక నేపథ్యములలో పరిగణలోనికి వచ్చు మన శరీరములకు సంబంధించిన అనేక వాస్తవములు ఉన్నాయి, అవి మన భౌతిక వయస్సు, మన సామర్థ్యతలు మరియు బలహీనతలు, మన జన్యువులు, మరియు మన వివేచనా సామర్థ్యములు వంటివి. ఉదాహరణకు, ద్వితీ. 1:35-39లో ఇశ్రాయేలులోని పెద్దలను మరియు పిల్లలను దేవుడు ఈ విధంగా వ్యత్యాసపరచాడు:

> నేను మీపితరులకిచ్చెదనని ప్రమాణము చేసిన యీ మంచి దేశమును ఈ చెడ్డతరము వారిలో ... కాలేబు తప్ప మరి ఎవడును చూడడు... యెహోషువ దానిలో ప్రవేశించును ... ఆ దినమున మంచి చెడ్డలనెరుగని మీ కుమారులు, అనగా—



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అపహరింపబడుదురని మీరు చెప్పిన మీ పిల్లలు దానిలో ప్రవేశింతురు; దానిని వారి కిచ్చెదను; వారు దానిని స్వాధీనపరచుకొందురు (ద్వితీ. 1:35-39).

అరణ్యములో ఇశ్రాయేలు దేశము దేవుని మీద తిరుగుబాటు చేసినప్పుడు, యెహోషువ కాలేబులు మినహా, పెద్దల తరమువారందరినీ యెహోవా శిక్షించాడు. కాని ఆ తరము పిల్లలను ఆయన శిక్షించలేదు, ఎందుకంటే వారికి మంచి చెడులు తెలియవు. ఈ విధంగా మరియు అనేక ఇతర విధానములలో, మన నైతిక బాధ్యతలు మన భౌతిక పరిపక్వత మరియు మన వివేచనా సామర్థ్యముల ద్వారా పాక్షికముగా నిర్ధారించబడతాయని లేఖనము సూచిస్తుంది.

అయితే మన శరీరములకు సంబంధించిన కొన్ని వాస్తవములు మన నైతిక బాధ్యతలను ప్రభావితము చేయుటకు చాలవని కూడా లేఖనము బోధిస్తుంది. లేఖనములో అత్యంత ప్రాముఖ్యమైన ఉదాహరణగా, పాపము మన శరీరములలోనికి ప్రవేశించి, దేవునికి విధేయత చూపకుండా మనలను నివారిస్తుంది అను వాస్తవమును పరిగణించండి. అయినను, మన శరీరములలో నివసించుచున్న ఈ సమస్య వలన మనము చేయు పాపములను దేవుడు ఉపేక్షించడు. రోమా. 7:18-24లో పౌలు ఈ సమస్యను వివరించిన విధానమును వినండి.

> నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును ... అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది ... నా అవయవములలోనున్న పాపనియమమునకు నన్ను చెరపెట్టి లోబరచుకొనుచున్నది. ... ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? (రోమా. 7:18-24).

మన శరీరములలో నివసించు పాపము మనలను పాపము చేయునట్లు పురికొల్పుతుంది. కాని పౌలు చూపినట్లు, ఈ సందిగ్ధతకు పరిష్కారము మన దోషమును తిరస్కరించుట కాదుగాని, రక్షకుని ఎదుట అంగలార్చుట అయ్యున్నది.

జన్యువులు మరియు ప్రవర్తన మధ్య ఉన్న అనుబంధము కూడా దీనిని పోలియున్నది. ఒక వైపున జన్యువులు, మరొక వైపున నేరపరమైన హింస, త్రాగుడు, మరియు స్వలింగ సంయోగము వంటి ప్రవర్తనల మధ్య కూడా సంబంధములు ఉన్నాయని అనేకమంది శాస్త్రజ్ఞులు సూచించారు. కాబట్టి, మన జన్యువులు మరియు మనలో నివసించు పాపము దేవుని ఆజ్ఞలను పాటించుటను కష్టతరముచేస్తుంది అను విషయము వాస్తవము కాదు. ఏది ఏమైనా, దేవుని ఆజ్ఞలు మన కొరకు నిర్ణాయకమైయున్నవి. కాబట్టి, మన శరీరములు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాపము చేయుటను మనకు సులువుగాను స్వాభావికముగాను చేసినప్పటికీ, బైబిలు స్పష్టముగా ఖండించు పాపములను చేయునట్లు మనకు అనుమతి ఉన్నట్లుకాదు.

స్వభావము, వ్యక్తిగత అనుభవములు, మరియు మానవ శరీరమునకు సంబంధించిన వాస్తవాలను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, మనలో ప్రతి ఒక్కరికీ దేవుడు పురమాయించిన భూమికల యొక్క నైతిక ప్రాముఖ్యతను చూచుటకు ఇప్పుడు మనము సిద్ధముగా ఉన్నాము.

## భూమికలు

మనలో ప్రతి ఒక్కరికీ జీవితములో విభిన్నమైన భూమికలు ఉన్నాయి. లౌకిక లోకములో, మనము తల్లి, తండ్రి, బిడ్డ, అన్న, అక్క, భార్య, భర్త, ఉద్యోగి, యజమాని వంటి అనేక భూమికలను పోషిస్తుంటాము. ఇంతేగాక, దేవుడు ప్రజలను సంఘములో విభిన్నమైన స్థానములు మరియు బాధ్యతల కొరకు పిలచాడు కాబట్టి, పెద్దలు, పరిచారకులు, సువార్తికులు, బోధకులు, మొదలగువారు సంఘములో ఉన్నారు. మరియు సంఘములో మనకు అధికార స్థానము ఉన్నా లేకపోయినా, దేవుడు ప్రతి విశ్వాసికి ఆత్మీయ వరములను అనుగ్రహించాడు, మరియు క్రీస్తునందు మన సహోదరీ సహోదరులకు పరిచర్య చేయుటకు మన వరములను మనము ఉపయోగించాలని ఆయన కోరుచున్నాడు. మరియు ఈ భూమికలలో ప్రతి ఒక్కటి మన ఎదుట పలు శోధనలను మరియు బాధ్యతలను ఉంచుతుంది.

ఉదాహరణకు, సంఘములో మనము సేవకులముగా ఉంటే, జ్ఞానపూర్వకమైన మరియు దైవికమైన రీతిలో దేవుని ప్రజలను నిర్వహించుట, వారికి బోధించుట మరియు వారిని గద్దించుట మన బాధ్యత అయ్యున్నది. కాని సంఘములో మనము పిల్లలమైయుంటే, ఇట్టి అధికారము మరియు ప్రవర్తనను కలిగియుండుట తప్పు అవుతుంది. మరొక ఉదాహరణగా, సామర్థ్యముగల పెద్దలను గూర్చి, ముఖ్యముగా భర్తలు మరియు తండ్రులను గూర్చి మాట్లాడుతూ, తమను మరియు తమ కుటుంబములను పోషించుట కొరకు వారు పని చెయ్యాలని క్రొత్త నిబంధన బోధించు వాస్తవమును చూడండి. 1 తిమోతి 5:8లో పౌలు వ్రాసినట్లు:

> ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడైయుండును (1 తిమోతి 5:8).

కాబట్టి, ఇతరులకు సహాయము చేయుటకు కొందరు పని చేయు బాధ్యతను, ముఖ్యముగా కుటుంబమును పోషించు బాధ్యతగలవారిని ఇక్కడ మనము చూడవచ్చు. అదే విధముగా, మన కుటుంబములను పోషించమని మనకు హెచ్చరించబడినప్పుడు, ఆ బాధ్యతను తప్పించుకొను శోధనను మనము ఎదుర్కొంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎంతో కొంత వరకు, మనము పోషించు ప్రతి భూమికలో ఇలానే జరుగుతుంది. ప్రతి భూమిక మనకు ఒక విధమైన శోధనలను కలిగిస్తుంది మరియు మనపై కొన్ని బాధ్యతలను మోపుతుంది, మరియు ఈ విధంగా ప్రతి భూమిక మన నైతిక పరిస్థితిలో ఒక ప్రాముఖ్యమైన మరియు సంక్లిష్టమైన వాస్తవము అయ్యున్నది.

కాబట్టి, బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొను విషయానికి వచ్చేసరికి, ఒకరితో ఒకరు నివసించు సమాజములో సభ్యులుగా, మరియు మనతో మనము నివసించు వ్యక్తులముగా, మానవులముగా మన ఉనికికి సంబంధించిన అనేక వాస్తవములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.

## ముగింపు

ఈ పాఠములో బైబిలానుసారముగా నైతిక ప్రశ్నలకు జవాబిచ్చుటకు మనము మనస్సులో ఉంచుకోవలసిన ప్రధానమైన వాస్తవముల రకములను అవలోకనం చేశాము. స్వయంగా దేవుని గూర్చి, ముఖ్యముగా ఆయన అధికారము, నియంత్రణ, మరియు సాన్నిధ్యమును గూర్చి మనము అనేక ప్రాముఖ్యమైన వాస్తవాలను గుర్తించాము. ప్రాకృతిక మరియు ఆశ్చర్యకరమైన మండలములను రెంటిని చూస్తూ, సాధారణముగా సృష్టిలోని వాస్తవములను మనము వర్ణించాము. సమాజము యొక్క నేపథ్యములో మరియు వ్యక్తిగత స్థాయిలో కూడా మానవాళిని మనము పరిగణించాము. మన నైతిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను సమీక్షించుటకు ఈ మూడు మౌలిక విభాగములు మనకు మంచి ఆరంభ బిందువులుగా పని చేస్తాయి.

పరిస్థితుల దృష్టికోణము నుండి నీతిశాస్త్రమును మనము చూసినప్పుడు, దేవుని ఎదుట మన బాధ్యతలను ప్రభావితము చేయు వాస్తవములన్నిటిని గుర్తించి, వాటిని పరిగణలోనికి తీసుకొనుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది. ఈ వాస్తవములలో దేవుని ఉనికి మరియు గుణము ఎల్లప్పుడూ అత్యంత మౌలికమైనదైయున్నది, కాని మన చుట్టుపక్కలకు మరియు మనకు సంబంధించిన వాస్తవాలు కూడా మనపై నైతిక బాధ్యతలను మోపుతాయి. కాబట్టి, మనము ఎన్ని వాస్తవములను చూడగలిగితే, మన నైతిక ఎంపికలు నిజముగా బైబిలు నిర్ణయాలైయున్నవని అంత ఎక్కువగా నిశ్చయతను కలిగియుండవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.